RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 19, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, గురువారం - 24 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-

## ఉగ్రదాడికి తీవ్ర నిరసన...

నలుపు రంగులో ఫ్రంట్ పేజీలు ప్రచురించిన కశ్మీరీ వార్తాపత్రికలు




కశ్మీర్ లో నరమేధం
ఉగ్రవాద దుశ్చర్యకు 28 మంది బలి
నెత్తురోడిన పహల్గామ్
ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన కశ్మీర్ పత్రికలు

## త్రివిధ దళాధిపతులతో రక్షణ మంత్రి రాజ్ నాథ్ అత్యవసర భేటీ



పహల్గామ్ ఉగ్రదాడిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉన్నతస్థాయి సమీక్ష
భేటీకి ఎన్ఎస్ఏ అజిత్ దోవల్ కూడా హాజరు
జమ్మూ కశ్మీర్‌లో భద్రతా పరిస్థితి, తదుపరి చర్యలపై చర్చ

## కశ్మీర్‌కు బుకింగ్స్ క్యాన్సిల్ చేసుకుంటున్న పర్యాటకులు



- ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఇప్పుడిప్పుడే పుంజుకుంటోన్న కశ్మీర్ పర్యాటక రంగం
- జూన్ వరకు 90 శాతం బుకింగ్స్ కాగా దాడి తర్వాత 80 శాతం రద్దైనట్లు ఒక టూర్ ఆపరేటర్ వెల్లడి
- అమర్‌నాథ్ యాత్ర నాటికి పరిస్థితులు మెరుగుపడవచ్చని ఆశాభావం

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం సహకరించింది: కేటీఆర్



- ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- సభా స్థలిని పరిశీలించిన కేటీఆర్, భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడి
- ప్రభుత్వ విద్యుత్‌పై నమ్మకం లేదని, 200 జనరేటర్లు ఏర్పాటు చేస్తున్నామన్న కేటీఆర్
- సభలో కాంగ్రెస్, బీజేపీలపై కేసీఆర్ ప్రసంగిస్తారని వెల్లడి
- పహల్గాం ఉగ్రదాడి మృతులకు బీఆర్ఎస్ నేతల నివాళి

# మల్టీ పర్పస్ వర్కర్లు, కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది రేవంత్ సర్కార్...

- రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్.. వారికి ఒక్క పూట మాత్రమే పని
- తెలంగాణలోని పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు, కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది రేవంత్ సర్కార్.
- గ్రామ పంచాయతీ కార్మికులకు ఒక్క పూట విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి
- రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ
- గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగాయి..




హైదరాబాద్, : తెలంగాణలో ఎండలు బెంబేలెత్తిస్తున్నాయి. గత కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు అధికంగా పెరగడంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అటు రాష్ట్రంలోని ఉద్యోగులు, కార్మికులు సైతం ఎండలో విధులు నిర్వర్తించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తెలంగాణలోని మిగతా..2లో

## బీజేపీ నేత పరువు నష్టం కేసు.. హైకోర్టు మెట్లెక్కిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి!



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు
- నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం కేసు కొట్టివేయాలని అభ్యర్థన
- ఎన్నికల ప్రసంగంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు వేసిన దావా
- కోర్టు హాజరు నుంచి మినహాయింపు, మధ్యంతర ఉత్తర్వులు కోరిన సీఎం

## కశ్మీర్ లో ముష్కరుల కోసం కొనసాగుతున్న భారీ వేట..



- పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం కశ్మీర్‌లో తీవ్ర ఉద్రిక్తత
- భద్రతా బలగాల భారీ మోహరింపు, దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కోసం ముమ్మర గాలింపు
- ఘటనను ఖండిస్తున్న అంతర్జాతీయ సమాజం

## శ్రీనగర్ నుంచి అమాంతం పెరిగిన టిక్కెట్ ధరలు.. రామ్మోహన్ నాయుడు కీలక ఆదేశాలు



వివరాలు 2లో..

పహల్గాం ఉగ్రదాడి తర్వాత శ్రీనగర్ విమాన ఛార్జీల నియంత్రణపై కేంద్రం చర్యలు
విమాన ఛార్జీలు పెంచరాదని సంస్థలకు మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదేశం
పర్యాటకుల తరలింపునకు అదనపు విమానాల ఏర్పాటు
టికెట్ రద్దు, మార్పు రుసుములు రద్దు చేసిన ఎయిర్‌లైన్స్
6 గంటల్లో 3,337 మంది ప్రయాణించిన వైనం

# ప్రముఖ వ్యూహకర్తతో జగన్ మంత్రాంగం

## - 2019 ఫార్ములా రిపీట్..!!

- పార్టీని తిరిగి క్షేత్ర స్థాయి నుంచి పూర్తి స్థాయి లో బలోపేతం చేయటం పైన ఫోకస్
- పీఏసీ సమావేశంలోనూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.
- 2024 లో అంచనాలు తప్పిన జగన్
- మాజీ సీఎం జగన్ ఓటమి నుంచి కొత్త పాఠాలు నేర్చుకున్నారు.
- ఓటమితో రూటు మార్చన జగన్
- 2019 ఫార్ములాతో జనంలోకి రానున్న జగన్



**అమరావతి,:** మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పార్టీని తిరిగి క్షేత్ర స్థాయి నుంచి పూర్తి స్థాయి లో బలోపేతం చేయటం పైన ఫోకస్ చేసారు. తాజాగా జరిగిన పీఏసీ సమావేశంలోనూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ సభ్యత్వం.. భీమా సదుపాయం గురించి పార్టీలో కసరత్తు కొన సాగుతోంది. ఇదే సమయంలో జిల్లాల అధ్యక్షుల నియామకం పూర్తి చేస్తున్నారు. జిల్లాల పర్యటన లకు సిద్దం అవుతున్నారు. ఇక, మిగతా..2లో

# వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు...

- ఒంగోలులో నిన్న టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య
- అమ్మనబ్రోలు గ్రామానికి వచ్చిన చంద్రబాబు
- వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులకు పరామర్శ

## హంతకులకు మాస్ వార్నింగ్



**అమరావతి,:** ఒంగోలులో నిన్న రాత్రి హత్యకు గురైన తెలుగుదేశం పార్టీ నేత వీరయ్య చౌదరి భౌతికకాయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ నివాళులర్పించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు మిగతా..2లో

## పహల్గామ్ ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోంది



- ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు జనసేనాని ప్రగాఢ సానుభూతి
- వారి గౌరవార్థం జనసేన పార్టీ ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు సంతాప దినాలు
- మంగళగిరిలోని జనసేన కార్యాలయం లో పార్టీ జెండా అవనతం

## ఉగ్రదాడిలో తెలుగు వ్యక్తులు మృతి చెందడం పట్ల సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు



ఫహల్గామ్ ఉగ్రదాడిలో ఇద్దరు తెలుగు వ్యక్తుల మృతి
తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపీ సీఎం చంద్రబాబు
ఉగ్రవాద చర్యలు సమాజానికి మాయని మచ్చ వంటివని వెల్లడి
ఉగ్రవాదం ద్వారా ఇప్పటివరకు ఎలాంటి లక్ష్యాలు నెరవేరలేదని స్పష్టీకరణ

**అమరావతి,:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాద దాడిలో చెందిన ఇద్దరు తెలుగు వ్యక్తులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జె.ఎస్. చంద్రమౌళి, మధుసూదన్ మిగతా..2లో

నేటి శుభోదయ
గురువారం - 24 - ఏప్రిల్ - 2025

## ఉగ్రదాడికి తీవ్ర నిరసన...

### నలుపు రంగులో ఫ్రంట్ పేజీలు ప్రచురించిన కశ్మీరీ వార్తాపత్రికలు

**న్యూఢిల్లీ,:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోర ఉగ్రవాద దాడికి నిరసనగా అక్కడి ప్రధాన వార్తాపత్రికలు అసాధారణ రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశాయి. బుధవారం నాడు అనేక ప్రముఖ ఆంగ్ల, ఉర్దూ దినపత్రికలు తమ మొదటి పేజీలను నలుపు రంగులో ప్రచురించి, దాడి పట్ల తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. ఈ దాడిలో అత్యధికులు పర్యాటకులు కాగా, మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు, అనేక మంది గాయపడ్డారు. ఇటీవలి కాలంలో కశ్మీర్ లోయలో జరిగిన అత్యంత దారుణమైన దాడులలో ఇది ఒకటిగా నిలిచింది. ఈ భయానక ఘటనకు వ్యతిరేకంగా గ్రేటర్ కాశ్మీర్, రైజింగ్ కాశ్మీర్, కాశ్మీర్ ఉజ్మా, ఆఫ్తాబ్, తమీల్ ఇర్షాద్ వంటి ప్రముఖ పత్రికలన్నీ ఏకతాటిపై నిలిచాయి. తమ సంప్రదాయ డిజైన్లను పక్కనపెట్టి, ముఖచిత్రాలను పూర్తిగా నల్ల రంగులోకి మార్చాయి. వార్తల శీర్షికలు, సంపాదకీయాలను తెలుపు, ఎరుపు రంగు అక్షరాలతో ముద్రించాయి. ఇది దాడి బాధితులకు సంఘీభావంగా, ఉగ్రవాద చర్యకు తీవ్ర నిరసనగా నిలిచింది. "ఘోరం: కాశ్మీర్ ఛిద్రం, కాశ్మీరీలు దుఃఖితులు" అనే ప్రధాన శీర్షికను గ్రేటర్ కాశ్మీర్ పత్రిక తన నల్ల ముఖచిత్రంపై తెల్ల అక్షరాలతో ప్రముఖంగా ప్రచురించింది. దాని కింద ఎరుపు రంగులో "పహల్గామ్‌లో భయంకర ఉగ్రదాడిలో 26 మంది మృతి" అని ఉప శీర్షికను ఇచ్చింది. "పచ్చిక బయళ్లలో ఊచకోత – కశ్మీర్ ఆత్మను రక్షించండి" అనే పేరుతో అదే పత్రిక రాసిన సంపాదకీయం అమాయకుల ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. "భూతల స్వర్గం"గా తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్న జమ్మూ కాశ్మీర్‌పై ఈ సంఘటన చీకటి నీడలను పడేసిందని ఆవేదన వ్యక్తం చేసింది. "ఈ హేయమైన చర్య కేవలం అమాయకులపై దాడి మాత్రమే కాదు, కాశ్మీర్ అస్తిత్వానికి, విలువలైన ఆతిథ్యం, ఆర్థిక వ్యవస్థ, పెళుసుగా ఉన్న శాంతికి ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి. ఈ క్రూరత్వాన్ని కాశ్మీర్ ఆత్మ ముక్తకంఠంతో ఖండిస్తోంది. అందాన్ని చూడటానికి వచ్చి విషాదాన్ని ఎదుర్కొన్న బాధితుల కుటుంబాలకు హృదయపూర్వక సంతాపం తెలియజేస్తోంది" అని సంపాదకీయం పేర్కొంది. సుందరమైన బేతాబ్ వ్యాలీ వంటి పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు దాడి చేయగలగడం భద్రతా లోపాలను ఎత్తి చూపుతోందని సంపాదకీయం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. "పరిమిత ప్రవేశం ఉన్న ప్రదేశంలో ఇంతటి ఉగ్రదాడి జరగడం నిఘా, సమన్వయ లోపాన్ని సూచిస్తోంది. ఇది మేల్కొలుపు కావాలి" అని హెచ్చరించింది."కాశ్మీర్ ప్రజలు చాలా కాలంగా హింసను భరిస్తున్నారు, అయినా వారి స్ఫూర్తి చెక్కుచెదరలేదు. ఈ దాడి విభజనకు దారితీయకూడదు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనల్ని ఏకం చేయాలి. దృఢ సంకల్పంతో మాత్రమే మన భూమి భవిష్యత్తును కాపాడుకోగలం" అని పేర్కొంది.

## త్రివిధ దళాధిపతులతో

## రక్షణ మంత్రి రాజ్ నాథ్ అత్యవసర భేటీ

**న్యూఢిల్లీ,:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులే లక్ష్యంగా జరిగిన కిరాతక ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం భద్రతా చర్యలను ముమ్మరం చేసింది. ఈ దాడి ఘటనపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేడు ఢిల్లీలో ఉన్నతస్థాయి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కీలక భేటీకి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నౌకాదళ చీఫ్ దినేష్ త్రిపాఠి, వైమానిక దళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ హాజరయ్యారు. జమ్మూ కాశ్మీర్‌లోని ప్రస్తుత భద్రతా పరిస్థితులు, ఉగ్రవాదుల ఏరివేతకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. పహల్గామ్, చుట్టుపక్కల ప్రాంతాల్లో నెలకొన్న తాజా భద్రతా వాతావరణంపై త్రివిధ దళాధిపతులు రక్షణ మంత్రికి సమగ్రంగా వివరించారు. ఈ అంశంపై కేబినెట్ భద్రతా కమిటీ సమావేశంలో కూడా చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు, ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకునేందుకు భద్రతా దళాలు ఆపరేషన్లను తీవ్రతరం చేశాయి. దాడి జరిగిన ప్రాంతం సమీపంలోకి అదనపు బలగాలను తరలించారు. ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు నిర్దిష్ట ప్రణాళికలతో 'సెర్చ్ అండ్ డెస్ట్రాయ్' ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులు ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. స్థానిక భద్రతా దళాలను అప్రమత్తం చేశారు. ఈ క్రమంలో, దాడికి పాల్పడిన ముగ్గురు అనుమానిత ఉగ్రవాదుల స్కెచ్‌లను భద్రతా ఏజెన్సీలు ఇవాళ విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజీ (కోడ్ నేమ్: మూసా), సులేమాన్ షా (కోడ్ నేమ్: యూనస్), అబూ తల్హా (కోడ్ నేమ్: ఆసిఫ్)గా గుర్తించినట్లు అధికారులు తెలిపారని పీటీఐ వార్తా సంస్థ తెలిపింది. వీరు గతంలో పూంచ్ ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద ఘటనల్లో కూడా పాల్గొన్నారని అధికారులు అనుమానిస్తున్నారు. వీరి కోసం కాశ్మీర్ లోయ వ్యాప్తంగా ముమ్మర గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## కశ్మీర్‌కు బుకింగ్స్ క్యాన్సిల్ చేసుకుంటున్న పర్యాటకులు

**న్యూఢిల్లీ,:** జమ్ముకాశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి ప్రభావం కశ్మీర్ పర్యాటక రంగంపై పడుతోంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న కశ్మీర్ పర్యాటక రంగాన్ని ఇది తీవ్రంగా దెబ్బతీసింది. ఈ దాడి పర్యాటకులలో భయాందోళనలను రేకెత్తించడంతో పాటు, దేశవ్యాప్తంగా ప్రతికూల సంకేతాలను పంపింది. దాడి జరిగిన వెంటనే పర్యాటకులు తమ ప్రయాణాలను రద్దు చేసుకోవడం ప్రారంభించారు. "మాకు జూన్ వరకు 90 శాతం బుకింగ్‌లు ఖరారయ్యాయి. కానీ దాడి తర్వాత దాదాపు 80 శాతం బుకింగ్‌లు రద్దయ్యాయి" అని శ్రీనగర్‌కు చెందిన ఒక టూర్ ఆపరేటర్ ఇష్ఫాక్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. బుకింగ్‌ల రద్దు కంటే, ఈ దాడి పర్యాటక రంగంపై చూపే దీర్ఘకాలిక ప్రభావం పైనే ఎక్కువ ఆందోళన నెలకొందని ఆయన అన్నారు. దాడి తర్వాత, కశ్మీర్‌కు వచ్చిన పర్యాటకులు తమ భద్రత గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బెంగళూరు నుంచి వచ్చిన 40 మంది పర్యాటకుల బృందంలో ఆరుగురు భయంతో తమ ప్రయాణాన్ని అర్ధాంతరంగా ముగించుకుని వెనుదిరిగారు. ఏళ్ల తరబడి శ్రమించి పర్యాటకులను కశ్మీర్ సందర్శనకు ఒప్పించామని, కానీ ఈ దాడి తర్వాత ఆ ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరయ్యాయని ఒక క్యాబ్ ఆపరేటర్ శివమ్ వాపోయారు. తమ వ్యాపారం కోలుకోవడానికి దశాబ్దం పట్టవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా ప్రశాంతంగా ఉన్న పరిస్థితుల తర్వాత జరిగిన ఈ దాడితో పర్యాటక రంగం భారీ నష్టాన్ని చవిచూస్తుందని ప్రముఖ హెూటల్ యజమాని ముస్తాక్ ఛాయా తెలిపారు. అయితే, ప్రభుత్వం పరిస్థితిని సమర్థవంతంగా నియంత్రిస్తే జూన్‌లో అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమయ్యే నాటికి పరిస్థితి మెరుగుపడవచ్చని కొందరు టూర్ ఆపరేటర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు

## ప్రభుత్వ యంత్రాంగం సహకరించింది: కేటీఆర్

**హైదరాబాద్, :** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటివరకు సహకరించిందని, సభ ముగిసే వరకు ఇదే సహకారం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. ఇది ప్రభుత్వ వ్యతిరేక పోరాట సభ కాదని, కేవలం పార్టీ వార్షికోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకుంటున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఏప్రిల్ 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. పార్టీ నేతలతో కలిసి సభాస్థలిని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ అస్థిత్వాన్ని కేసీఆర్ హిమాలయాల స్థాయికి తీసుకెళ్లారని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారు గులాబీ జెండా వైపే చూస్తున్నారని, బీఆర్ఎస్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని కేటీఆర్ అన్నారు. వరంగల్ గడ్డపై బీఆర్ఎస్ గతంలో అనేక విజయవంతమైన సభలు నిర్వహించిందని, ఇప్పుడు పార్టీ వార్షికోత్సవ సభకు కూడా ఇదే వేదిక కావడం సంతోషంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. సభకు లక్షలాదిగా ప్రజలు తరలివస్తారని అంచనా వేస్తున్నామని, సుమారు 40 వేల వాహనాలకు సరిపడా పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. వేసవి దృష్ట్యా 10 లక్షల మంచి నీటి బాటిళ్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతామని, వైద్య సేవలకు గాను 100 వైద్య బృందాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ సరఫరాపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదని అన్నారు. ప్రభుత్వ విద్యుత్‌పై నమ్మకం లేనందున, సభా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్తగా 200 జనరేటర్లను ఏర్పాటు చేసుకుంటున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ అతిపెద్ద బహిరంగ సభగా నిలిచిపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ప్రసంగాన్ని వినేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎడ్లబండ్లపై కూడా సభకు తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఈ సభ వేదికగా కేసీఆర్... కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరును, బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తారని చెప్పారు. ఏప్రిల్ 27న రాష్ట్రంలోని 12,796 గ్రామ పంచాయతీలలో పార్టీ జెండా ఆవిష్కరించి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

పహల్గాం మృతులకు నివాళి

అంతకుముందు, జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

## కశ్మీర్ లో ముష్కరుల కోసం కొనసాగుతున్న భారీ వేట..



**న్యూఢిల్లీ,:** పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి కశ్మీర్ లోయను భయాందోళనల్లో ముంచెత్తింది. దాడికి పాల్పడిన ఉగ్రవాదులు సమీప ప్రాంతాల్లోనే నక్కి ఉండవచ్చని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, దాడి జరిగినప్పటి నుంచి కశ్మీర్ వ్యాప్తంగా భద్రతా బలగాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. అనుమానిత ప్రాంతాలను జల్లెడ పడుతూ, ఉగ్రమూకల కోసం వేట కొనసాగిస్తున్నాయి. దాడిలో సుమారు 8 నుంచి 10 మంది ఉగ్రవాదులు పాల్గొని ఉండవచ్చని, వీరిలో 5 నుంచి 7 మంది పాకిస్థాన్‌కు చెందిన వారుగా అనుమానిస్తున్నట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఈ దాడికి తామే బాధ్యులమని లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించుకుంది. దాడి సమయంలో ఉగ్రవాదులు కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకున్నారని, మహిళలు, చిన్నారుల జోలికి వెళ్లలేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నట్లు తెలుస్తోంది. వ్యక్తుల గుర్తింపు కార్డులను పరిశీలించి, వారి మత వివరాలు అడిగి తెలుసుకున్న తర్వాతే కాల్పులకు తెగబడినట్లు సమాచారం. ఈ దాడిలో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్ దేశాలకు చెందిన ఇద్దరు విదేశీ పౌరులు కూడా ఉన్నారని స్థానిక అధికారులు ధృవీకరించారు. ఉగ్రదాడి నేపథ్యంలో, భారత్–పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొందని, పాక్ వైమానిక దళాలు సరిహద్దుల వైపు కదులుతున్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో భారత సైన్యం కూడా అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాని మోదీ మాట్లాడారు.

# శ్రీనగర్ నుంచి అమాంతం పెరిగిన టిక్కెట్ ధరలు..

## రామ్మోహన్ నాయుడు కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,: జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి విమాన ప్రయాణ ఛార్జీలను అదుపులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. విమాన టికెట్ ధరలను విపరీతంగా పెంచవద్దని అన్ని విమానయాన సంస్థలకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఉగ్రదాడి అనంతరం శ్రీనగర్ నుంచి ప్రధాన నగరాలకు విమాన టికెట్ల ధరలు అమాంతం పెరిగాయి. ఢిల్లీ, ముంబై వంటి నగరాలకు టికెట్ ధరలు కొన్ని సందర్భాల్లో రూ. 20,000 దాటాయి. పలు విమానయాన సంస్థల ఆన్‌లైన్ పోర్టళ్లలో టికెట్లు అమ్ముడైపోయాయని లేదా పరిమిత సంఖ్యలో అధిక ధరలకు అందుబాటులో ఉన్నాయని కనిపించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకుంది. శ్రీనగర్ నుంచి పర్యాటకుల సురక్షిత ప్రయాణానికి నిరంతరం కృషి చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమాన ఛార్జీలు పెంచకుండా ఉండేందుకు విమానయాన కంపెనీలకు కఠిన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఛార్జీలను పర్యవేక్షిస్తూ సహేతుకమైన స్థాయిలో ఉండేలా చూస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటకుల సౌకర్యార్థం, చిక్కుకుపోయిన వారిని తరలించేందుకు అదనపు విమాన సర్వీసులను నడుపుతున్నట్లు ఆయన ధృవీకరించారు. తొలుత ఢిల్లీ, ముంబైలకు చెరో రెండు చొప్పున మొత్తం నాలుగు అదనపు విమానాలను మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. బుధవారం నాడు ఢిల్లీకి మరో మూడు అదనపు విమానాలను నడిపారు. వాటిలో ఇండిగో 6%జు% 3203 (సాయంత్రం 5 గంటలకు బయలుదేరి 6 గంటలకు చేరుకుంటుంది), ఇండిగో 6%జు% 3103 (సాయంత్రం 6 గంటలకు బయలుదేరి 7:30 గంటలకు చేరుకుంటుంది), రాత్రి 10:30 గంటలకు స్పైస్‌జెట్ విమానం బయలుదేరుతుంది. శ్రీనగర్ నుంచి పనిచేస్తున్న అన్ని విమానయాన సంస్థలు టికెట్ల రద్దు, ప్రయాణ తేదీ మార్పులపై విధించే రుసుములను రద్దు చేశాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇది మానవత్వం, సంఘీభావం చూపించాల్సిన సమయమని కేంద్ర మంత్రి అన్నారు. ప్రతి పౌరుడికి అండగా ఉంటామని, అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ప్రయాణికుల రద్దీ పెరిగిన నేపథ్యంలో శ్రీనగర్ విమానాశ్రయంలో సౌకర్యాలను విస్తరించారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య విమానాశ్రయం నుంచి 20 విమానాలు బయలుదేరాయని, మొత్తం 3,337 మంది ప్రయాణికులు వెళ్లారని మంత్రి తెలిపారు. ప్రయాణికుల కోసం ఆహారం, నీరు పంపిణీ చేస్తున్నామని, టెర్మినల్ వెలుపల వేచి ఉండే వారి కోసం అదనంగా ఒక టెంట్‌ను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఇదిలా ఉండగా, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కూడా బుధవారం ఒక అడ్వైజరీని జారీ చేసింది. శ్రీనగర్ నుంచి విమాన సర్వీసుల సంఖ్యను పెంచాలని, బుకింగ్ మార్పులపై రుసుంలను రద్దు చేయాలని ఎయిర్ ఇండియా, ఇండిగో సహా అన్ని వాణిజ్య విమానయాన సంస్థలను కోరింది. పర్యాటకుల నుంచి ఊహించని డిమాండ్ కారణంగా శ్రీనగర్ నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు నిరంతరాయ కనెక్టివిటీ అవసరమని డీజీసీఏ నొక్కి చెప్పింది.

## బీజేపీ నేత పరువు నష్టం కేసు..

## హైకోర్టు మెట్లెక్కిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి!

**హైదరాబాద్, :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని ఆయన ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేత కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు. బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఆ సభలో అన్నారని వెంకటేశ్వర్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు, కేసు విచారణ ప్రక్రియను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు సమర్పించారు. ఈ నేపథ్యంలో, ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న విచారణను నిలిపివేయాలని, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు విచారణపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే తనకు కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కూడా ఆయన తన పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## పహల్గామ్ ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోంది

**అమరావతి,:** పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలిచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుందని తెలిపారు. "పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోంది. ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. వారి గౌరవార్థం జనసేన పార్టీ ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుంది. మా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో ఐక్యంగా ఉందాం. మన భారత ఐక్యతను ఏ ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలి. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం... కలిసికట్టుగా ఉందాం. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది" అని పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు. ఈ ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.

## మల్టీ పర్పస్ వర్కర్లు, కార్మికులకు

## గుడ్ న్యూస్ చెప్పింది రేవంత్ సర్కార్...

మొదటి పేజి తరువాయి



ఈ మేరకు తెలంగాణలోని పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు, కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది రేవంత్ సర్కార్. ఎండల్లో విధులు నిర్వర్తించడంలో గ్రామ పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మండుతున్న ఎండల నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఒక్క పూట విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగాయని.. మండుటెండలో విధులు నిర్వర్తించడం కష్టంగా ఉందని కార్మిక సంఘాలు ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించాయి. తీవ్రమైన వేసవి పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక్క పూట విధులకు అనుమతించాలని కోరాయి. అయితే కార్మిక సంఘాల విజ్ఞప్తిని దృష్టిలోకి తీసుకున్న ప్రభుత్వం.. వాతావరణ పరిస్థితులను బట్టి పని సమయాలు సర్దుబాటు చేయాలని సూచించింది. ప్రస్తుతం తెలంగాణలోని పంచాయతీల్లో దాదాపు 50–60 వేలకు పైగా ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. వీరు గ్రామ పంచాయతీలో అనేక రకాల విధులు నిర్వహిస్తారు. గ్రామంలో వీధులు శుభ్రం చేయటం, చెత్త సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించడం, డ్రైనేజీలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లడం వంటి పనులు చేస్తారు. నీటి ట్యాంకర్లు, ట్రాక్టర్లు నడపడం, నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించడం, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలలో మొక్కలకు నీరు పోయడం, ఇంటి పన్ను, ఇతర పన్నుల బిల్లులు వసూలు చేయటం చేస్తారు. పంచాయతీల్లోని మల్టీ పర్పస్ వర్కర్లు ప్రస్తుతం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. జీతాలు టైమ్ కు పడక నానా ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది తక్కువగా ఉండటం వల్ల ఒక్కొక్కరిపై పని భారం ఎక్కువగా ఉంటోంది. చాలా మంది కార్మికులు ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికీ వారిని రెగ్యులర్ చేయలేదు.

## ప్రముఖ వ్యూహకర్తతో జగన్ మంత్రాంగం

మొదటి పేజి తరువాయి



జిల్లాల పర్యటన లకు సిద్దం అవుతున్నారు. ఇక, సోషల్ ఇంజనీరింగ్ విషయంలో 2024 లో అంచనాలు తప్పిన జగన్.. ఇప్పుడు ఆచి తూచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా తాజా నిర్ణయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. మాజీ సీఎం జగన్ ఓటమి నుంచి కొత్త పాఠాలు నేర్చుకున్నారు. వై నాట్ 175 అనే నినాదంతో 2024 ఎన్నికల బరిలోకి దిగిన జగన్ దారుణమైన ఓటమి పాలయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తవుతోంది. ఈ కాలంలో తాను ఎక్కడ దెబ్బ తిన్నదీ.. ఏ నిర్ణయాలు తనకు ఈ ఫలితానికి కారణమయ్యాయనేది జగన్ విశ్లేషించారు. దీంతో..తన నిర్ణయాలను మార్చుకుంటూ వచ్చే ఎన్నికలకు సిద్దం అవుతున్నారు. ముందుగా పార్టీ ప్రక్షాళన – బలోపేతం పైన ఫోకస్ చేసా రు. జిల్లాల అధ్యక్షుల నుంచి పీఏసీ వరకు సామాజిక – ప్రాంతీయ సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ సీనియర్లకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఇదే సమయంలో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ఒక ప్రముఖ వ్యూహకర్తతోనూ కొంత కాలంగా మంత్రాంగం సాగిస్తున్నట్లు సమాచారం. 2019 ఎన్నికల సమయంలో ప్రశాంత్ కిశోర్ జగన్ కోసం పని చేసారు. ఆ తరువాత దూరమయ్యారు. 2024 లో రిషి రాజ్ సింగ్ పని చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పుడు, బెంగళూరు కేంద్రంగా ఈ వ్యూహకర్తతో భవిష్యత్ కార్యాచరణ డిసైడ్ చేస్తున్నట్లు సమాచారం. 2024 ఎన్నికల సమయంలో జగన్ కొత్త తరహా సోషల్ ఇంజనీరింగ్ పేరుతో సరికొత్త సమీకరణాల ను అమలు చేసారు. అభ్యర్థుల నియోజకవర్గాల మార్పు – టికెట్ల ఖరారు లో చేసిన ప్రయోగాలు బెడిసి కొట్టాయి. దీంతో, ఇప్పుడు తిరిగి తనకు దూరమైన వర్గాలకు దగ్గర అయ్యే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లాల అధ్యక్షుల నియామకం.. కూటమికి మూలాలుగా ఉన్న వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రధానంగా గోదావరి, ఉమ్మడి విశాఖ జిల్లాల్లో జగన్ 2019 లో అన్ని సామాజిక వర్గాల మద్దతు కూడగట్టేలా టికెట్ల కేటాయింపు.. పార్టీలో బాధ్యతలు...వరుస సమావేశాలు..వారి అవసరాలకు అనుగుణంగా హామీలు ఇచ్చి.. అందరి మద్దతు పొందారు. ఫలితంగా పవన్ పార్టీ పోటీలో ఉన్నా.. మెజార్టీ కాపు ఓటింగ్ వైసీపీకే దక్కింది. టీడీపీ 23 సీట్లకు పరిమితం కాగా, జగన్ కు 151 సీట్లు వచ్చాయి. ఇప్పుడు తిరిగి జగన్ అందరివాడుగా మారాలని ప్రయత్నిస్తున్నారు. పార్టీ నియామకాల్లో గత అయిదేళ్ల నిర్ణయానికి భిన్నంగా తాజాగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అదే సమయంలో పార్టీ కేడర్ కు దూరం కావటంతో జరిగిన నష్టం గుర్తించారు. ఇప్పుడు కార్యకర్తలకు ఇచ్చే ప్రాధాన్యత పదే పదే చెబుతున్నారు. వచ్చే నెల నుంచి తాడేపల్లిలో కార్యకర్తలకు.. ప్రజలకు అందుబాటులో ఉండాలని డిసైడ్ అయ్యారు. జూన్ నుంచి జిల్లాల పర్య టనలు ప్రారంభించాలని జగన్ నిర్ణయించారు. దీంతో.. ఇప్పుడు జగన్ తిరిగి 2019 తరహాలో అమలు చేస్తున్న ఇంజనీరింగ్ ఎంత వరకు కలిసి వస్తుందనేది చూడాల్సి ఉంది.

## వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు...

మొదటి పేజి తరువాయి

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చేరుకున్న సీఎం, వీరయ్య చౌదరి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలుస్తోంది. అమ్మనబ్రోలుకు చేరుకున్న ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణ రెడ్డి, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు శాసనసభ్యులు, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు. వారు కూడా వీరయ్య చౌదరి భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, వీరయ్య చౌదరిని దారుణంగా హతమార్చారని వెల్లడించారు. కరడుగట్టిన నేరస్తుల కంటే దారుణంగా హత్య చేశారని, 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయంటే ఎలా చంపారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వారు భూమ్మీద ఉండేందుకు అనర్హులు... వారిని ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఇంత ఘోరానికి పాల్పడిన వ్యక్తులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని, తద్వారా వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తామని చెప్పారు. వీరయ్య చౌదరి ఎంతో సమర్థుడైన నాయకుడని, పార్టీకి ఎన్నో సేవలు అందించారని చంద్రబాబు కొనియాడారు. లోకేశ్ తో పాటు పాదయాత్రలో 100 రోజుల పాటు తిరిగాడని గుర్తు చేసుకున్నారు. ఎవరికి కష్టం వచ్చినా ఆదుకునే వ్యక్తి... పిలిస్తే పలికే నేత వీరయ్య... ఇలాంటి వ్యక్తిని చంపేశారని, నిందితులను వదిలిపెట్టే ప్రశ్నే లేదని పునరుద్ఘాటించారు. నిందితులు ఎంత తెలివైనవాళ్లు అయినా ఎక్కడో ఒక చోట క్లూస్ వదిలిపెడతారని, వారు ఎక్కడున్నా గాలించి పట్టుకుంటామని అన్నారు. హంతకుల కోసం 12 బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. ఈ మండలంలో టీడీపీకి 10 వేల ఓట్ల మెజారిటీ వచ్చిందంటే వీరయ్య చౌదరి సత్తా ఏంటో అర్థమవుతుందని అన్నారు. ఇటువంటి మంచి నాయకుడ్ని కోల్పోవడం బాధ కలుగుతుందని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలో ఉండి కూడా ఇలాంటి ఘోరాలు జరుగుతుండడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిక... మీరు కూడా కాలగర్భంలో కలిసిపోతారు జాగ్రత్త అంటూ వార్నింగ్ ఇచ్చారు. కార్యకర్తలు భయపడొద్దని, ఓ కుటుంబ పెద్దగా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నేర రాజకీయాలు చేసే పరిస్థితి కనిపిస్తోందని, అలాంటి వారిని అందరినీ తుదముట్టించే వరకు ఈ పోరాటం ఆగదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఉగ్రదాడిలో తెలుగు వ్యక్తులు మృతి చెందడం పట్ల సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జె.ఎస్. చంద్రమౌళి, మధుసూదన్ కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ విషాద ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి, ఉగ్రవాదుల దాడిలో తెలుగు సమాజానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ తీరని లోటును తట్టుకునే శక్తిని ఆ కుటుంబాలకు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఉగ్రవాద చర్యలు సమాజానికి మాయని మచ్చ వంటివని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. చరిత్రను పరిశీలిస్తే, ఉగ్రవాదం, హింస ద్వారా ఏ లక్ష్యాలు నెరవేరలేదని స్పష్టమవుతుందని అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో, ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో కేంద్రం తీసుకుంటున్న దృఢమైన, నిర్ణయాత్మక చర్యలకు తమ సంఘీభావం ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ఘోరానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

## పహల్గాం దాడి ఎఫెక్ట్..

## పాకిస్థాన్‌పై భారత్ సంచలన నిర్ణయాలివే!

ఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రికులపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై చేపట్టిన దర్యాప్తులో ఈ దాడి వెనుక బాహ్య శక్తుల హస్తం ఉన్నట్లు బలమైన ఆధారాలు లభించాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో, ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశమై పరిస్థితిని సమీక్షించింది. దర్యాప్తులో వెల్లడైన అంశాల ఆధారంగా పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా అమల్లో ఉన్న సింధు జలాల ఒప్పందాన్ని (ఇండస్ వాటర్ ట్రీటీ) తక్షణమే నిలిపివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన నిర్ణయాలను ఈ కమిటీయే తీసుకుంటుంది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ జమ్ముకశ్మీర్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపారు. ఇండస్ వాటర్ ఒప్పందాన్ని నిలిపివేస్తున్నామని వెల్లడించారు. అలాగే అటారీ – వాఘా చెక్ పోస్టును కూడా వెంటనే నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పర్యాటకులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని స్పష్టం చేశారు. ప్రత్యేక వీసాలను కూడా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రేపు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయనుంది.

## జపాన్ పర్యటన ముగించుకుని

## హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి, బృందం

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ నెల 16వ తేదీన రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనకు వెళ్లింది. అక్కడ వివిధ కంపెనీలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించింది. ఈ క్రమంలో రూ. 12,062 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా తెలంగాణ యువతకు సుమారు 35,000 ఉద్యోగ అవకాశాలు వస్తాయని ప్రభుత్వం తెలిపింది. జపాన్‌కు చెందిన మారుబెని కంపెనీ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసుకుంది. రూ. 1,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఎన్టీటీ డేటా, నెయిసా సంస్థలతోనూ తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సంస్థలు రూ. 10,500 కోట్ల పెట్టుబడులతో హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నాయి.

## 'సెవిస్' రద్దుపై కోర్టు కీలక ఆదేశం..

ఢిల్లీ: అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థుల వీసాలు, స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(సెవిస్) రికార్డుల రద్దు వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూర్తి లా ఫర్మ్ దాఖలు చేసిన వ్యాజ్యంపై స్పందించిన జార్జియాలోని ఫెడరల్ జడ్జి, చట్టవిరుద్ధంగా 'సెవిస్' రికార్డులు రద్దు చేయబడిన 133 మంది విద్యార్థులకు తాత్కాలిక ఊరట కల్పించారు. వారి 'సెవిస్' రికార్డులను తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశిస్తూ తాత్కాలిక ఉత్తర్వులు(టీఆర్ఓలు) జారీ చేశారు. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ , ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు ఇటీవల అనేక మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసి, వారి 'సెవిస్' రికార్డులను రద్దు చేస్తున్నాయి. చాలా సందర్భాలలో నేరారోపణలు రుజువు కాకపోయినా, కేవలం చిన్న చిన్న సమస్యలు (ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటివి) పేర్కొంటూ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. అమెరికన్ ఇమ్మిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ ప్రకారం, 2025 జనవరి 20 నుంచి ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రద్దు చేసిన 4,736 సెవిస్ రికార్డులలో 50 శాతం మంది భారతీయ విద్యార్థులే కావడం గమనార్హం. వీరిలో ఎక్కువ మంది ఎఫ్–1 వీసా హోల్డర్లు, ఆప్టిమల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ) చేస్తున్నవారే ఉన్నారు. ఓపీటీలో ఉన్నవారు ఇప్పటికే చదువు పూర్తిచేసి అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నారు. మూర్తి లా ఫర్మ్ ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం, కోర్టు జారీ చేసిన టీఆర్ఓలు ప్రస్తుతానికి తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే అందిస్తాయి. కేసులో తుది తీర్పు వచ్చేవరకు విద్యార్థుల 'సెవిస్' రికార్డులు పునరుద్ధరించబడతాయి. అయినప్పటికీ టీఆర్ఓ మంజూరు చేయడం... కేసులో విజయావకాశాలు బలంగా ఉన్నాయని సూచిస్తుందని వారు పేర్కొన్నారు. చిన్న చిన్న కారణాలు, కొన్నిసార్లు నిరసనల సమీపంలో ఉండటం లేదా అభిప్రాయాలు వ్యక్తం చేయడం వంటి వాటికే 'సెవిస్' రద్దు చేస్తున్నారని, దీనికి స్పష్టమైన నియమ నిబంధనలను ప్రభుత్వం ఉదహరించడం లేదని న్యాయవాదులు వాదిస్తున్నారు. ఈ చర్యలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర గందరగోళానికి, ఆందోళనకు గురవుతున్నారు. విద్యాభ్యాసం మధ్యలో ఉన్నవారు, భారీగా పెట్టుబడులు పెట్టినవారు భవిష్యత్తుపై అనిశ్చితితో కొట్టుమిట్టాడుతున్నారు.

## పశువుల దాహాన్ని తీర్చేందుకు నీటి తొట్లు ఏర్పాటు



**(నేటి శుభోదయ):** 23 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి: కారంపూడి మండల కేంద్రమైన కారండిపూడిలో వినుకొండ రోడ్ లో మోడల్ స్కూల్ సమీపంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నీటి తొట్లు కట్టించారు. పశువులకు ఈ నీటి కుంటలు ఎంతో ఉపయోగపడుతున్నాయని బుధవారం రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండు వేసవిలో నీరు దొరకక పశువులు ఎంతో అల్లాడిపోయేవని, కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి తోట్లు వలన దాహం తీరుస్తున్నాయన్నారు. ఇటువంటి మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వాన్ని రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు . పశువులు మేతకు వెళ్లి సమయానికి నీటితోట్లలో నీటిని నింపి సిద్ధంగా ఉంచుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం సిబ్బందికి రైతులు అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో
# పల్నాడు జిల్లాకు అరుదైన గౌరవం

### 600 మార్కులకు గాను 598 మార్కులు సాధించిన ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్ విద్యార్థిని పావనిచంద్రిక

### విద్యార్థినిని అభినందించిన ఉపాధ్యాయులు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు



**(నేటి శుభోదయ):** 23 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలో పల్నాడు జిల్లాకు అరుదైన గౌరవం దక్కింది. మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదువుతున్న విద్యార్థిని పావని చంద్రికకు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 598 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది.



అత్యుత్తమ మార్కులు సాధించిన పావని ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు తో పాటు మండల విద్య శాఖ అధికారి రవికుమార్ అభినందించారు. మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు విద్యార్థిని ని అభినందించారు.

## బైసారన్ జమ్ము కాశ్మీర్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్చివేత

### జనసేన ఆధ్వర్యంలో మృతిచెందిన వారికి ఆత్మ శాంతి చేకూరాలని జనసేన సమన్వయకర్త నిరాహార దీక్ష




**(నేటి శుభోదయ):** 23 ఏప్రిల్ పల్నాడు జిల్లా వినుకొండ: జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర



పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మంది కాల్చి వేయడాన్ని వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ మరియు వినుకొండ జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది ఈ దాడికి సంబంధించి జనసేన పార్టీ ఆదేశాల మేరకు కొవ్వొత్తుల ర్యాలీ మరియు నిరాహార దీక్షలు మరియు సంతాప సభలు వినుకొండ నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది....

## బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బాపట్ల లోకసభ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్



**(నేటి శుభోదయ):** 23 ఏప్రిల్ ఉమ్మడి గుంటూరు జిల్లా : సంతనూతలపాడు నియోజకవర్గం టీడీపీ నేత, పార్టీ అధికార ప్రతినిధి వీరయ్య చౌదరి హత్య వార్త నన్ను షాక్ కు గురిచేసింది. ఒంగోలులోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరిని దుండగులు అంత్యత కిరాతకంగా నరికి చంపడం దారుణం.వీరయ్య చౌదరి మరణం పార్టీ కి తీరని లోటు... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను... వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది... ఈ హత్య కు కారణం అయిన నిందితులను పోలీసులు విచారణ జరిపి తక్షణమే శిక్షించాలి...

## బైసారన్ జమ్మూ కాశ్మీర్ దగ్గర లో ఉగ్రవాదుల దాడుల్లో పర్యాటకులు మృతి.. గుండె సుహాసిని మాదిగ దిగ్భ్రాంతి



**(నేటి శుభోదయ):** 23 ఏప్రిల్ : ఉగ్రదాడిలో పర్యాటకులు మృతి.. సుహాసిని మాదిగ దిగ్భ్రాంతి ఉగ్రదాడుల్లో జమ్ము కాశ్మీర్ పర్యాటకుల మరణం భద్రాచల ఎంఆర్పిఎస్ మహిళా నాయకురాలు నాయకుడు తివ్రా దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని పేర్కొన్నారు. తీవ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కేంద్రాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మీ గుండె సుహాసిని మాదిగ ఎంఆర్పిఎస్ మహిళా నాయకురాలు

# ఉగ్రదాడిలో పర్యాటకులు మృతి

### ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు. కందుకూరి రమేష్ మాదిగ మాదిగ దిగ్భ్రాంత

### ఉగ్రదాడిలో పర్యాటకులు మృతి.. కందుకూరి రమేష్ మాదిగ దిగ్భ్రాంతి

### ఉగ్రదాడుల్లో జమ్ము కాశ్మీర్ పర్యాటకుల మరణం చాలా బాధాకరం



**(నేటి శుభోదయ):** పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి రమేష్ మాదిగ తివ్రా దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని పేర్కొన్నారు. తీవ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కేంద్రాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌లో ఈకో టూరిజం ...

### ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ చంద్రశేఖర్ . కలెక్టర్‌తో సమీక్ష సమావేశం. - ఉమ్మెడ టు బాసర.

నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** తెలంగాణకు జీవనాడిగా నిలిచిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) బ్యాక్ వాటర్ ప్రాంతాలను ఎకో టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తూంది. ఈ మేరకు ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ (సీసీఎఫ్) చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ఎకో టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్‌తో కలిసి





నందిపేట మండలంలోని ఉమ్మెడ,నడుకూడ, చిన్నయాణం, నవీపేట్ మండలం జలాలాపూర్ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి అటవీ, రెవెన్యూ, నీటి పారుదల శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉమ్మెడ - జలాలాపూర్ పరిసరాల్లో 1.20 ఎకరాలు, 3 ఎకరాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి అనువైన వాతావరణం ఉందని కలెక్టర్ వివరించారు. సీసీఎఫ్ మాట్లాడుతూ, సమగ్ర ప్రణాళికలు, నిధుల అవసరాల వివరాలతో నివేదికలు సమర్పిస్తే వెంటనే బడ్జెట్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణతోపాటు ప్రజలకు ఉపాధి కల్పించాలన్నదే ఈ ప్రాజెక్టు లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే 25 సఫారీ వాహనాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. బోటింగ్, వాచ్ టవర్, రెస్టారెంట్, పార్కింగ్ ప్రదేశాలు వంటి మౌలిక సదుపాయాలను ప్రారంభ దశలో అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఉమ్మెడ నుండి బాసర వరకు బోటింగ్ మార్గం, ఉమ్మెడ-గాదెపల్లి (20 కి.మీ), గాదెపల్లి-జలాలాపూర్ (16 కి.మీ) వరకు సఫారీ మార్గాలను కూడా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఈ సమీక్షలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈరోజు డొంకేశ్వర్



మండల కేంద్రంలోని చిన్న యానం గ్రామంలో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ముంపు గ్రామాలలో ఏర్పడిన ఈకో టూరిజం స్థలం పరిశీలన చేయడం జరిగింది. నడుకుడా గాదేపల్లి ఇరిగేషన్ సిబ్బంది అందరూ కలిసి స్థల పరిశీలన చేసి ఇక్కడ త్వరలో ఈకో టూరిజం కోసం పర్యటన పర్యాటకుల కోసం చిన్న యానం పర్యాటక రంగంగా అభివృద్ధి చెందితే స్థానిక ప్రజలకు ఉపాధి దొరకడమే కాకుండా ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు కావున ప్రతి ఒక్కరు పర్యాటక రంగం పట్ల శ్రద్ధ వహించాలని వన్యప్రాణులను రక్షించుకోవాలని ఆయన తెలిపారు

# రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్' వేడుకలు

### ముఖ్య అతిథి డిస్ట్రిక్ట్ ఎలక్ట్రిసిటి ఆఫీసర్(ఎస్.ఇ) ఇ. శ్రీనివాసాచారి ఖమ్మం చేతుల మీదుగా విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలు

ఖమ్మం, **(నేటి శుభోదయ):** స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్-డే వేడుకలకు ముఖ్య అతిథిగా ఇ.శ్రీనివాసాచారి, డిస్ట్రిక్ట్ ఎలక్ట్రిసిటి ఆఫీసర్(ఎస్.ఇ) ఖమ్మం, రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి గ్రాడ్యూషన్-డే ను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రెజొనెన్స్ కే.జి. విద్యార్థులు స్నాతకోత్సవ వేషాధారణలో వేదికపై వారు హుషారుగా పట్టాలు అందుకున్నారు. కిండర్ గ్రాడ్యుయేట్స్ ఆట, పాటలతో ప్రాంగణం అంతా పండుగను తలపించేలా అందరిని ఆనందపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇ.శ్రీనివాసాచారి, డిస్ట్రిక్ట్ ఎలక్ట్రిసిటి ఆఫీసర్(ఎస్.ఇ)ఖమ్మం మాట్లాడుతూ కె.జి. విద్యార్థులలో ఈ గ్రాడ్యుయేషన్ నూతన






ఉత్సాహం కలిగిస్తుంది. నర్సరీ, ఎల్.కే.జి, యు.కే.జి. తరగతులను పూర్తి చేసుకొని మొదటి తరగతిలో అడుగుపెట్టబోతున్న కే.జి. విద్యార్థులందరికి మనస్పూర్తిగా అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తూ విద్యార్థులు వేసవి సెలవులలో అమ్మమ్మ, నానమ్మ ఇండ్లకు, బంధువుల ఇండ్లకు వెళ్తూ అందరితో కలిసి మెలిసి ఉండడం వలన మంచి విలువలు, అలవాట్లు, మానవ సంబంధాలు పెరుగుతాయని తెలియజేసి యూనివర్సిటి స్థాయిలో డిగ్రీ పూర్తి చేసుకునే విద్యార్థులకు డిగ్రి పట్టా ఇస్తున్నట్లుగా కే.జి.గ్రాడ్యుయేషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మరువలేని తీపి జ్ఞాపకంగా, ప్రోత్సాహాన్ని కలిగిస్తున్న రెజొనెన్స్ శ్రీనగర్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. డైరెక్టర్ కె.శ్రీధర్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులే పిల్లలకు మొదటి ఉపాధ్యాయులు అని, వారు తమ పిల్లల కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కెటాయించాలని, పిల్లలు అడిగే వివిధ ప్రశ్నలకు మనం ఎంతో ఓపికగా సమాధానం చెప్పాలని కోరారు. దానివలన చిన్నారులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుంటారంటూ తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం నుండే వారి పనులు వారు చేసుకునేలా సూచించడం వలన వారిలో శ్రమైక జీవన సౌందర్యాన్ని తెలుసుకోగలగడంతో పాటు భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దబడుతారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు అందరి విద్యార్థుల మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామంటూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికలతో కూడిన భోదన చేస్తూన్నమంటూ వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ విద్యార్థులకు అభినందలను, ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఇటువంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం వలన చిన్నారులకు స్కూల్‌పై, చదువుపై ఆసక్తి కలిగి ఉత్సాహంగా, ఆనందంగా స్కూలుకు వస్తారంటూ వివిధ వేషాధారణలతో వచ్చిన చిన్నారులను ఆశీర్వదిస్తూ ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రకృతి పుత్రుని కుటుంబానికి మాజీ ఎంపీ నామ సహాయం

### పద్మశ్రీ వనజీవి రామయ్య దశదిన కర్మ నిమిత్తం నామ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

ఖమ్మం, **(నేటి శుభోదయ):** ఇటీవల పరమ పదించిన ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య దశదిన కర్మ గురువారం జరగనున్న నేపథ్యంలో ఆయన కుటుంబానికి ఆర్థికంగా తోడుగా నిలవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొంత నగదు సహాయాన్ని అందించారు. ఇటీవల రామయ్య స్వగృహానికి నామ వచ్చినప్పుడు వారి కుటుంబానికి అండగా వుంటానని రామయ్య కుటుంబ సభ్యులకు నామ చెప్పడం జరిగిందని అందులో భాగంగా ఈ సాయాన్ని బుధవారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి లో రామయ్య స్వగృహం లో వారి సతీమణి జానమ్మకు బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనజీవి రామయ్య పర్యావరణ పరిరక్షణ కోసం చేసిన సేవలు భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. చెట్లను మనుషులుగా చూస్తూ వాటిని సంరక్షించడం ఆయన జీవిత ధ్యేయంగా మారిందని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రకృతి పట్ల ప్రేమ, పట్టుదల, త్యాగానికి చిరునామా అన్నారు. నామ నాగేశ్వరరావు గతంలో కూడా పలు సందర్భాలలో వనజీవి రామయ్య ని వ్యక్తిగతంగా కలుసుకుని, ఆయన సేవలను అభినందించారని, అంతే కాకుండా వారి చేసే కార్యక్రమాలకు నామ తోడ్పాటు అందజేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు.



దశదిన కర్మకు అవసరమైన ఖర్చులను కొంతవరకూ భరించేందుకు ముందుకొచ్చిన నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమయాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా మానవతా విలువలతో స్పందించటం అభినందనీయం అని పలువురు ప్రజాప్రతినిధులు వ్యాఖ్యానించారు. వనజీవి రామయ్య తన జీవితాంతం వృక్షాలను ప్రేమిస్తూ, వాటి పరిరక్షణకే తన జీవితాన్ని అంకితంగా గడిపారని తెలిపారు. వనజీవి రామయ్య మహోన్నత వ్యక్తి అని వారి కుటుంబానికి అండగా నిలవడం మన బాధ్యత అన్నారు. నామ నాగేశ్వరరావు నిరంతరం ప్రజల కోసం పాటుపడే నాయకుడే కాకుండా మానవతావాదిగా ఆయన చేసే సేవ కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, గొడ్డేటి మాధవరావు, వాకాదని కోటేశ్వరరావు, పాల్వంచ రాజేష్, బానోత్ కృష్ణ, శీలం రవికుమార్, ఏపూరి తరుణ్, మేకల ఉదయ్ కుమార్, ఆలకుంట వెంకటేష్, డి.ఎల్లయ్య, పి.ఎల్లయ్య, డి.బాబు, పి.లక్ష్మయ్య, జి.వెంకటేష్, కళ్లెం సీతయ్య, ఎరపుల రాజా, ఏడుకొండలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విస్సన్నపేట శ్రీ సిద్ధార్థ కళాశాల విద్యార్థిని విద్యార్థుల 10 వ తరగతి ఫలితాలలో రికార్డుల మోత


కె. డింపుల్ 584/600


కె. హర్షిత్ 582/600


పి.బి.ఎన్ సాయిరాం 581/600

### శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థలు అంటేనే ఒక ప్రభంజనం

విస్సన్నపేట : నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థలు అంటేనే ఒక ప్రభంజనం అని నిరూపించిన విద్యార్థిని విద్యార్థులు 2025 మార్చి 10 వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో శ్రీ సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ చాటి మొదటి స్థానంలో నిలిచారని శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ మేడ మోహన్రావు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు ఏవైనా శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలదే మొదటి స్థానం అని ఆయన అన్నారు ఈరోజు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కొరివి డింపుల్ ఆశ్లేష 584 మార్కులు, జక్కుల హర్షిత్ 582 మార్కులు పిబిఎన్ సాయిరాం 581, పొన్నూరు సాయి ప్రసన్న 577, కొండ వరద పూజిత 569, చన్నేళ్ల సుమనాశ్రీ 569 మార్కులతో తమ సత్తా చాటారని మా విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులు 500 మార్కులకు పైన వచ్చిన వారు 49 మంది కాగా ఉత్తీర్ణత శాతం 92 సాధించడం జరిగిందని ఈ సందర్భంగా విద్యాసంస్థల యాజమాన్యం మేడ మోహన్రావు, డైరెక్టర్స్ మేడ హర్ష దీప్తి లు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది,


పి. సాయి ప్రసన్న 577/600


కె. పూజిత 569/600


సిహెచ్ సుమన శ్రీ 569/600

## ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్)

### పట్టణ అధ్యక్షుని గా జీ.వి. లక్ష్మీనారాయణ ఎన్నిక



ఖమ్మం లీగల్,(**నేటి శుభోదయ**): ఖమ్మం బార్ అసోసియేషన్ తో పాటు జిల్లాలో వివిధ బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికల్లో ఐ ఏ ఎల్ తరపున గెలిచిన వారిని హోటల్ సూర్యతేజ లో జరిగిన ఐఏఎల్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం లో వివిద బార్ అసోసియేషన్ లలో గెలుపొందిన సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఐఏఎల్ పట్టణ కమిటీ ఎన్నిక జరగగా పట్టణ అధ్యక్షుని గా జీ.వీ.లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ముమ్మడి సతీష్ ఎన్నికయ్యారు. వారితో పాటు ఆఫీస్ బేరర్స్ గా ఎం. డి. పర్వేజ్, ఆర్. ఎన్. నారాయణ స్వామి, రామ్మూర్తి, రెడ్డయ్య, శివకుమారి, ఎస్ రాంబాబు, కోటేశ్వరరావు, టి. మధు, కె. మన్మధరావు, కె. మల్లేష్, బి. నాగేశ్వరావు తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో ఐఏఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ లతీఫ్, గౌరవాధ్యక్షులు పారుపల్లి అమర చంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు , షేక్. నస్రీన్ తదితరులు పాల్గన్నారు.

## తిరుపతిలో శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులను ప్రారంభించిన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



ఏపీ (**నేటి శుభోదయ**): రిపోర్టర్ సచివాలయం అమరావతి: క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. తిరుపతిలో శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులను ప్రారంభించిన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి. కాంప్లెక్స్ ప్రాంగణంలో మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహం ఆవిష్కరించిన మంత్రి. తిరుపతిలో ఇప్పటికే ఎక్కడ లేని విధంగా అధునాతనమైన ఇండోర్ స్టేడియం ప్రారంభించాం. క్రీడల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. 3% రిజర్వేషన్ ఇస్తున్నాం, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇస్తూ క్రీడాకారులకు మౌళిక సదుపాయాలు అందిస్తున్నాం. కార్యక్రమంలో పాల్గొన్న శాప్ చైర్మన్ రవి నాయుడు, స్థానిక శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీ బస్తీ వాసులకు తాగునీటి సరఫరా అందిస్తున్న జలమండలి అధికారులు



మణికొండ ప్రతినిధి. (నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ యువ నాయకుడు భాను చందర్ ఆద్వర్యంలో గత మార్చి నెల 21 న జలమండలి అధికారులను కలసి మణికొండ క్వార్టర్స్ లో ఎన్నో ఏళ్ల క్రితం వేసిన 4 ఇంచిల పైప్ లైన్ ద్వారా త్రాగు నీటి సరఫరా అవుతున్నదని, జనాభా పెరుగుదలకు అనుకూలముగా మంచి నీరు అందించాలని కనుక 4 ఇంచిల లైన్ మార్చి కనీసం 6 ఇంచిల లైన్ వేయాలని విన్నవించుకోవడం



జరిగినను స్పందన లేనందున తిరిగి 16 ఏప్రియల్ రోజున మళ్లీ ఒకసారి స్థానిక నాయకులు జి.శ్రీనివాస్, రాజు, దుర్గేశ్, శ్రీనివాస్, చారి, రాయప్ప, చిన్నాలతో పాటు ఇతర బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అందరూ మేనేజర్ రామకృష్ణను కలసి వినతి పత్రం సమర్పించడం జరిగినది, పర్యవసానముగా అట్టి అధికారి నిన్న మంగళవారం రోజున స్వయముగా విచేసి పరిస్థితులు అవగాహన చేసుకుని 6 ఇంచిల నీటి పైప్ లైన్ వేయడానికి అనుకూలముగా అంచనాలను పై అధికారులకు తెలియ పరుస్తానని తెలిపారు. అట్టి సమయంలో భాను చందర్ తో పాటు మోహన కృష్ణ, రాజు, దుర్గేశ్, శ్రీనివాస్, రవి, రామ్ తది తరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి విషయంలో సహకరించిన అధికారులకు, స్థానికులకు, బి.ఆర్.ఎస్ పార్టీ మిత్రులకు అందరికీ భాను చందర్ హృదయ పూర్వక ధన్యవాదములు తెలియ పరచినాడు.

## మణికొండలో ప్రజా సమస్యలపై కొనసాగుతున్న బిఆర్ఎస్ పార్టీ నేతల ప్రజాభిప్రాయ సేకరణ



మణికొండ ప్రతినిధి. (నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ ప్రజలుఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా నేడు కూడా మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కాలనీలలో పర్యటించి ప్రజల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట శ్రీరామ్ నగర్ సెక్రటేరియట్ కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు వెల్లుబుచ్చిన ప్రధాన సమస్యలు పందెంవాగు నాలా చెత్తా చెదారం మూలానా మురికి నీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో, పరిశుభ్రత పూర్తిగా కరువై నీరు నిలువ ఉండడం వలన భరించలేని కంపు వాసనతో పాటు దోమల బెడదతో బాధపడుతున్నారని తెలిపారు. పందేన్వాగు పక్కనే పార్కుకు నిర్దేశించిన ప్రాంతమంతా చెత్తా చెదారంతో నిండిపోయింది. ఒక ప్రక్క ప్రభుత్వ స్థలాలు లేవని చెబుతూనే ఉన్న ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవడంలో మునిసిపల్ అధికారులు విఫలమవుతున్నారు. పందెం వాగు పరివాహక ప్రాంతమంతా అన్యాక్రాంతమవుతున్నది. కావున మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులు సత్వరమే స్పందించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలి. వీధి శునకాలు ఎక్కువగా ఉన్న కారణంగా వీటికి వ్యాక్సినేషన్ మరియు పునరుత్పత్తి జరగకుండా



తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. కొత్తగా రోడ్డు వేసిన ప్రాంతంలో కనీస సాంకేతిక పద్ధతులు అవలంబించని కారణంగా డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ గుంతలుగా ఏర్పడడం జరిగింది.వీధి దీపాలు తరచూ పాడై పోతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు.ఇంటి పన్ను వసూలు చేసేటప్పుడు ముక్కు పిండి జి.హెచ్.ఎం.సి కన్నా మూడింతలు ఎక్కువ వసూలు చేస్తు ప్రజా సౌకర్యాలకు వచ్చేటప్పటికి జవాబుదారితనం కొరవడిందని పలువురు తెలియజేశారు. పై అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, అందె లక్ష్మణ్ రావు, బుద్ధోలు బాబు, మల్యాద్రి నాయుడు, ఉపేంద్రనాథ్ రెడ్డి, బిట్లుగా రాజు, శ్రీనివాస్ చారి, సంఘం శ్రీకాంత్, కిరణ్ యాలాల, జై రామ్, సుమనళిని, రమణ మూర్తి తది తరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెంట్రాజ్ పల్లి అమ్మాయికి రాష్ట్ర స్థాయి రెండో ర్యాంక్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్(**నేటి శుభోదయ**): డిచ్పల్లి మండలం మెంట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన కొత్త కాపు వైష్ణవి రెడ్డి తండ్రి పేరు నరేష్ రెడ్డి తండ్రి వృత్తిరీత్యా వరుణ్ కారు షో రూంలో పనిచేస్తూ తన కూతుర్ని నిజామాబాద్ లోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో చేర్పించడం జరిగింది. వెలువడిన ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరంలో 440 గాను 437 మార్కులతో రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు సాధించడం జరిగింది. వైష్ణవి మాట్లాడుతూ నా ఈ యొక్క ర్యాంకు రావడానికి కారణం మా ఎస్సార్ జూనియర్ కాలేజ్ నా కల డాక్టర్ కావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న తప్పకుండా డాక్టర్ అవుతాను ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో మంచి విద్య క్రమశిక్షణ ఉంటుందని వైష్ణవి తెలియజేసింది.ఈ సందర్భంగా %బా=% కళాశాల డీజిఎం గోవర్ధన్ రెడ్డి, జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్, ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, అధ్యాపక బృందానికి తండ్రి నరేష్ రెడ్డికి కుటుంబ సభ్యులకు వైష్ణవి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవ నిర్వాకుడు కందికట్ల సిద్దు రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా

### నిరుద్యోగులైన యువతి యువకులు నుంచి అనవ్యస్పందన.

### శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ లో జాబ్ మేల నిర్వహణ.




శంషాబాద్, ప్రతినిధి. (నేటి శుభోదయ): ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగాలు దొరక్క నిరాశ్రయులుగా ఉండి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త, కందకట్ల సిద్దు రెడ్డి ఆధ్వర్యంలో రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ లో బుధవారం పెద్ద ఎత్తున జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. టుమారో 100 కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాకు అధిక సంఖ్యలో తరలిరావాలని సిద్ది రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నిరుద్యోగ యువతీ



యువకులు వేల సంఖ్యలో రాజ్ మహల్ లో జరిగిన జాబ్ మేళా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కందికట్ల సిద్దు రెడ్డి జాబ్ మేళాను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎర్రటి ఎండలో వచ్చే నిరుద్యోగ యువతీ యువకులకు మజ్జిగ మంచినీళ్లు ఇతరత్రా సౌకర్యాలను సిద్దు రెడ్డి కల్పించారు. సుధీర్ రెడ్డి ముందస్తుగా చెప్పిన ప్రకారం నిరుద్యోగ యువతీ యువకులు తమ క్వాలిఫికేషన్ సంబంధించిన సర్టిఫికెట్లతో ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు. సుమారు 100 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటినుంచి సామాజిక సేవా దృక్పథం కలిగి ఉన్న సిద్దు రెడ్డి నిరుద్యోగ యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి జాబులు దొరకక తమ జీవితాలు విడుదల కాకుండా ఉండాలన్న లక్ష్యంతో ఈ జాబ్ మేళా ను చేపట్టారు. ఈ జాబ్ మే లను సద్వినియోగం చేసుకునేందుకు శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు ఇతర ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువతీ యువకులు భారీ సంఖ్యలో హాజరై తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు పలు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పించారు. ఇకపోతే సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులలో నుంచి బయోడేటాలు స్వీకరించిన కంపెనీలు త్వరలోనే వారిని పిలిపించి ఆయా సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కనిపిస్తారని కంపెనీ నిర్వాహకులు పేర్కొన్నారు. మంచిగా చదువుకొని జాబు లేక తమ జీవితాలను పాడు చేసుకోవద్దు అన్న ఉద్దేశంతో యువతి యువకులకు ఉద్యోగ ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని కందకట్ల సిద్దు రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే వారిని ప్రోత్సహించడంలో తనకు ఎంతో సంతోషం ఉందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సందర్భంగా జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువతీ యువకులు ఆయా కంపెనీలలో నిర్వాహకులు సెలెక్ట్ చేసి జాబ్ కల్పిస్తామని హామీ ఇవ్వడంతో సంతోషంతో తమ సర్టిఫికెట్లు జిరాక్స్ అలాగే బయోడేటాను కంపెనీల నిర్వాహకులకు అందజేసి వేరు జరిగారు. కు అనేక సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొని నిర్వహించి చేపట్టిన కందకట్ల సిద్దు రెడ్డి ఎంతో ఖర్చుతో కూడుకున్న జాబ్ మేళా కార్యక్రమాన్ని సైతం లెక్కచేయకుండా ఏర్పాటు చేసినందుకు ప్రజలు ఆయన కృషిని అభినందిస్తున్నారు. అంతకుముందు మెగా జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండాలని వారందరికీ ప్రముఖ వ్యాపారవేత్త కందికట్ల సిద్దు రెడ్డి ఆదర్శమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు ఈరోజు ప్రభుత్వం చేయాల్సి ఉండగా సిద్దు రెడ్డి ఈ కార్యక్రమాన్ని తన బుధ స్కందాలపై వేసుకొని సొంత డబ్బులతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని సిద్దు రెడ్డిని కొనియాడారు. మెగా జాబ్ మేళాలో అనేకమంది ఎలిజబుల్ అయి ఉద్యోగ అవకాశాలను సంపాదించుకున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని సిద్దు రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాజ్ మహల్ లో ప్రారంభించిన మెగా జాబ్ మేళా ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకు నిర్విరామంగా జరిగింది. సందర్భంగా పత్రికా మిత్రులు యువతి యువకులను జాబు వచ్చిందా అన్న విషయాన్ని అడగగా వారు తాము పలు కంపెనీలు తమల్ని ఎంపిక చేశారని హర్షం వ్యక్తం చేశారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలకు గుది బండ మారిన బయోమెట్రిక్ తాంబూసిస్తాన్ని రద్దు చేయాలి

### భావన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎం నరసింహ డిమాండ్.




శంషాబాద్ ప్రతినిధి. (నేటి శుభోదయ): భవన నిర్మాణ కార్మికుల ప్రతి సమస్యకు తంబు సిస్టం అనేది అనివార్యంగా మారిన సందర్భంలో తంబు సిస్టం పెట్టలేక ఎంతోమంది కార్మికులు లబ్ధిపంగా లేక పోయారని తక్షణమే తంబు సిస్టం రద్దు చేయాలని ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎం నరసింహ డిమాండ్ చేశాడు. గత రెండు రోజులుగా జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాల్గవ రాష్ట్ర మహాసభలో తీసుకున్న



కర్తవ్యాలను తీర్మానాలను ఆయన బుధవారం నాడు జరిగిన ప్రెస్ మీట్ లో తెలియజేశారు మహాసభ చేసిన తీర్మానాలు లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలి వలస కార్మికుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి అని డిమాండ్ చేసారు. భవన నిర్మాణ కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలి ముడి సరుకు రేట్లు పెరిగి భవన నిర్మాణాలు ఆగిపోయిన సందర్భంగా కార్మికులకు నష్ట పరిహారం కింద నెలకు 15 రోజుల చొప్పున వేతనాలు చెల్లించాలని అన్నారు. లేబర్ బోర్డు నుండి గాయపడి చనిపోయిన కార్మికులకు 6 లక్షల నుండి పది లక్షలకు ఎక్స్గ్రేషియా పెంచి ఇవ్వాలని నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలని పెకొన్నారు. మిత్రులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మోడీ ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని మార్చుకొని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలఅనియన కోరారు. భవన నిర్మాణ కార్మికుల పని ప్రదేశాలలో సేఫ్టీ పరికరాలు అమలు చేయాలన్నారు. కార్మిక సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలి 22 తీర్మానాలు మహాసభ ఏకగ్రీవంగా ఆమోదం చేసినట్లు ఎం నరసింహ తెలిపారు 75 మందితో నూతన కమిటీ అధ్యక్షునిగా మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ కార్యనిర్వాక అధ్యక్షునిగా గన్నారం రమేష్ ప్రధాన కార్యదర్శిగా పల్లా దేవేందర్ రెడ్డి నీ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసిందని విలేకరుల సమావేశంలో పల్లా దేవేందర్ రెడ్డి ప్రకటించారు ప్రెస్ మీట్ లో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు రాష్ట్ర కార్యదర్శిలు కమతం యాదగిరి, మల్లికార్జున్ శివశంకర్ ఎస్ మల్లేష్ కోశాధికారి కన్య గారి నరసింహారెడ్డి ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్, రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నర్రాగిరి అన్నపు ప్రభు, ఈ సమావేశంలో మున్సిపల్ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడే వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన సిఐటియు నేతలు




రాజేంద్రనగర్ ప్రతినిధి.(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ మండల కాటేదాన్ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జాజాల రుద్ర కుమార్, మాట్లాడుతూ మే ఫస్ట్ నా కార్మికుల ఏకమై మేడే జరుపుకోవాలని మండలంలో ప్రతి డివిజన్ అడ్డాల దగ్గరలో సీఐటీయూ జండా ఎగరాలని ప్రపంచ కార్మికులు ఏకం కావాలని ప్రతి కార్మికుడు ఉద్యమ బాటలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడు తీసుకొస్తుంది కాబట్టి కార్మికులు కర్షకులు ఉద్యమాలు చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకుంటే ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం దానికి విరుద్ధంగా చట్టాలు తీసుకొచ్చి కార్మికునికి 12 గంటలు యజమానులకు అనుకూలంగా చట్టాలను తీసుకొస్తున్నారు తీవ్ర ఆగ్రహం వ్యక్త చేసారు.కనీస వేతనం 26000 సుప్రీంకోర్టు తీర్పిస్తే కేంద్ర ప్రభుత్వం ఒక కార్మికునికి రోజుకు నోటు డెబ్బై బతకనీకే చాలు అని అంటున్నారు అంటే నెలకు 4600 ఒకవైపు నిత్యవసర సరుకులు పెంచుతూ మరోవైపు కార్మికుల చట్టాలను నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరగగొట్టుతున్నది ప్రభుత్వం అందుకనిమే నెల 20 తారీకు నాడు దేశవ్యాప్తంగా సమ్మె ప్రకటించడం జరిగింది అని గుర్తుశారు నాలుగు లేబర్ కోర్టులకు వ్యతిరేకంగా అన్ని ఏకమై ముందుకు వచ్చినాయి మే 20 తారీకు దేశవ్యాప్తంగా సమ్మె ప్రకటించింది అన్ని ప్రజా సంఘాలు ఏకమై మే తారీకు నాడు ప్రతి ఒక్క కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓ బిజెపికి సంబంధించిన సంఘం తప్ప ప్రతి ఒక్క రాజకీయ నాయకుని సంఘం ఏకమై మే 20 తారీకు దేశంలో పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొంటున్నారు అందుకని ప్రతి ఒక్క కార్మికులు మే డే మరియు మే 20 తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెను మండలంలో ఉన్న ప్రతి ఒక్క కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాటేదాన్ క్లస్టర్ పారిశ్రామిక కోశాధికారి పిసికే భాస్కర్ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటయ్య. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బజ్జలకూర స్వామి . రమేష్ .శివ. రాంచందర్. చంద్రకళ. శైలజ. లక్ష్మమ్మ. రమా. ఉమా. వేణు. ప్రమీల .అశోక్. యాదమ్మ. ప్రవీణ్. సచిన్.తదితరులు పాల్గొన్నారు.

## అమాయకులపై ఉగ్రవాదుల కాల్పులు క్షమించరాని నేరం

### నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ పహల్గాంలోని కాల్పుల ఘటనపై తీవ్ర ఆవేదన కాల్పుల్లో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతి



శంషాబాద్ ప్రతినిధి. (నేటి శుభోదయ): జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటన పై నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇది క్షమించారని నేరమని ఆయన పేర్కొన్నారు. అమాయక భారత పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే సైనికులు పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని ఎమ్మెల్యే శంకర్ డిమాండ్ చేశారు.భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేసారు..

# పహాల్గాం ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

## బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు డా.పత్య నాయక్

## శ్రీశైలం హైవేపై భారీ జాతీయ పతాకంతో నిరసన వ్యక్తం

## భారత్ తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ కనపడదు



ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జై భారత్ జై జై భారత్ అంటూ జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదం నశించాలి.ఉగ్రవాదులు డౌన్ డౌన్ అంటూ భారీ జాతీయ పతాకంతో పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడుడా.పత్య నాయక్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు.ఈ హేయమైన చర్యకు బాధ్యులైన వారిని చట్టం వదిలిపెట్ట బోదన్నారు.జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను.ఆత్మీయులను కోల్పోయిన వారికి బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలియజేశారు.భారతదేశం,భారత ఆర్మీ తలుచుకుంటే పాకిస్తాన్ 10 నిమిషాల్లో ప్రపంచ పటములో లేకుండా పోతుందని సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,ఖలీల్,మాజీ ఎంపీటీసీ కుమార్,సరిత పంతు నాయక్,మాజీ కౌన్సిలర్ రాధమ్మ- వెంకటయ్య,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ గుత్తి బాలస్వామి,హేమ్లా నాయక్,నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమేష్ నాయక్,సుభాష్,యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్,ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య,ఏనుముల రమేష్,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డేమోని శివకుమార్,సైదులు గౌడ్,కొమ్ము ప్రసాద్,సతీష్,మహేష్ నేత,శ్రీను నాయక్,మాల్యా నాయక్,శ్రీకాంత్ నాయక్,మణిపాల్ నాయక్,పత్య,గణేష్ నాయక్,రాములు,శివ,ఉమ్లా నాయక్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.




# పాల్వంచలో ప్రభుత్వ ఆసుపత్రిలో మొదలైన నూతన వైద్య సదుపాయాలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ, ఏప్రిల్ 23,( నేటి శుభోదయ): పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా మంజూరైన అత్యాధునిక పరికరాలు అందుబాటు లోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. కొత్తగా చెవి, ముక్కు, గొంతు, దంత, కంటి మరియు ఎముకలు కీళ్ళ విభాగాలలో ఓపిడి మరియు సర్జరీ కి సంబంధించిన పరికరాలు ఇటీవలే స్థానిక ఎం.ఎల్.ఏ చేతుల మీదుగా ప్రారంభించబడి అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స కానీ మరే ఇతర విరిగిన ఎముకలు మరియు కీళ్ళ కు సంబంధించిన శస్త్రచికిత్స చేయబడును.అలాగేకంటికి సంబంధించిన పూర్తి స్థాయి ఓపీ చూడబడును మరియు అన్ని రకాల వైద్య పరీక్షలు ,చెవి, ముక్కు, గొంతు సంబంధించిన ఓపీ మరియు గొంతు, ముక్కు సంబంధించిన ఆపరేషన్లు దంత విభాగానికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లు అందుబాటు లోకి వచ్చాయని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# టెన్త్ క్లాస్ ఏపీ ఫస్ట్ ర్యాంక్ మన మాచర్లకే..!

## విద్యార్థినికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి



**(నేటి శుభోదయ):** 23పల్నాడు జిల్లా కారంపూడి: పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మాచర్ల నియోజకవర్గం, ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని అంగడి పావని చంద్రిక సత్తా చాటింది. 600 మార్కులుగానూ.., 598 మార్కులు సాధించి, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచింది. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలు వేగంగా పునర్జీవం పోసుకుంటున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఓ ప్రకటనలో బుధవారం హర్షం వ్యక్తం చేశారు. కార్పోరేట్ విద్యా సంస్థకు ధీటుగా పోటీ పడుతూ.., ఏపీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో సత్తాచాటడం మంత్రి లోకేష్ నిబద్ధతకు నిదర్శనం అని ఆయన అన్నారు. అలానే పావని చంద్రిక తండ్రికి నేరుగా ఫోన్ చేసి.., విద్యార్థికి అభినందనలు తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరచడం మాచర్ల నియోజకవర్గానికే కాక పలనాడుకే గర్వకారణమని ఆయన అన్నారు. భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని పావనీ చంద్రిక కు, పాఠశాల ఉపాధ్యాయులకు ఒప్పిచర్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి, మాజీ వైస్ ఎంపీపీ పంగులూరి పుల్లయ్య, గ్రామ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

# గురువారం దిశా సర్వసభ్య సమావేశం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 23,( నేటి శుభోదయ): గురువారం 24వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామి రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

# మారుమోగిన కంట మహేశ్వర నామస్మరణం

## వేద పండితుల మంత్ర ఘోష నడుమ విగ్రహ ప్రతిష్ట

## కొండవనమాలలో కొలువుతీరిన గౌడ కుల దైవం

## శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయిరవి ఆధ్వర్యంలో ప్రతిష్ట మహోత్సవాలు

## సంబండ వర్గాలను ఏకం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత : శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి

ఖమ్మం, కొణిజర్ల,(నేటి శుభోదయ): ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం కొండ వనమాల గ్రామంలో కొలువైన కంఠమహేశ్వరుడు. వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ గౌడ కులదైవం



కొలువుదీరింది. గౌడ కులస్తుల ఆశలు ఆకాంక్షలను అద్దం పడుతూ భవిష్యత్తులో వారి కోరికలను తీర్చే కొంగు బంగారంగా కంఠమహేశ్వర స్వామి కొలువు తీరారు. శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ల కల సహకారం అయింది. మంత్రాల నడుమ భక్తుల జయ జయ ద్వానాల నడుమ విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం కొండ వనమాల సీతారాంపురం గ్రామంలో బుధవారం శ్రీ కంఠ మహేశ్వర స్వామి సురమాంబ దేవిల విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామ ప్రజలందరూ ఏకూవ జామునే పుణ్య స్నానాలు ఆచరించి ఆలయం వద్దకు చేరుకొని ఉదయం 7:54 గంటలకు విగ్రహ ప్రతిష్ట తంతు ముగించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఆలయం వద్ద మహా అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ఆ గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలందరూ విరివిగా హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి సేవలో తరించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.



సంబండ వర్గాలను ఏకం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ :



వైరా ఎమ్మెల్యే రామాదాసు నాయక్

సంపండ వర్గాలను ఏకం చేసి రాజ్యాధికారాన్ని చేపట్టిన మహా మనిషి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కొనియాడారు. ఆనాడే బడుగు బలహీన వర్గాలను ఒక తాటిపైకి తెచ్చి తనకంటూ సొంత సైన్యం ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను చేజెక్కించుకున్నారని తెలిపారు. ఆ కోటనుండే ప్రజల ఆశలు ఆకాంక్షలను నిర్వర్తించే విధంగా ప్రజాపాలన కొనసాగించారన్నారు. అంతేకాకుండా పోరాటస్ఫూర్తినింపారని, దృఢమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆనాడే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిరూపించారని తెలియజేశారు.



### దైవచింతనతో మానసిక ప్రశాంతత : శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి

దైవచింతనతో మానసిక ప్రశాంతత కలిగిద్దని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ధర్మాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే నాకు జన్మనిచ్చిన గ్రామంలో మా కుల దైవం కంట మహేశ్వర స్వామి సురుమాంబదేవిల ఆలయాన్ని నిర్మించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర







రెవెన్యూ శాఖ మంత్రి కార్యాలయపు ఇన్చార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, కొణిజర్ల మాజీ ఎంపీపీ, గ్రామ పెద్దలు గోసు మధు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, గోప నాయకులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్, గుడిద శ్రీనివాసరావు గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్,కుక్కల నాగేశ్వరరావు గౌడ్, గ్రామ గౌడ కుల పెద్దలు వత్సవాయి పుల్లయ్య, పొలగాని సుధాకర్, మరీదు వెంకయ్య, మోతపోతుల వెంకటేశ్వర్లు, మరీదు నాగేశ్వరరావు, పొలగాని లక్ష్మీనారాయణ, బొజ్జగని రమేష్, యాదవ్ సంఘం పెద్దలు, పెద్ద గొల్ల జానబోయిన మల్లయ్య, గోసు సాయిబాబు, బొరిగల పుల్లయ్య, సింగాల కృష్ణ బాలాజీ ఎస్టేట్ కార్యాలయం ఇన్చార్జి పోగుల రవికుమార్, కార్యాలయపు సిబ్బంది మార్కెటింగ్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 18వ సారి ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసిన చేతన మీ సేవ నిర్వాహకులు భూక్య రంజిత్

## మరో మరో మానవత్వాన్ని చాటుకున్న భూక్య రంజిత్ నాయక్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 23,( నేటి శుభోదయ): భద్రాచల పట్టణంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ రోడ్ లో గల ఉదయ హాస్పిటల్ లో అశ్వాపురం మండలం రామచంద్రపురం సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులు రైతు సంఘం నాయకులు కామ్రేడ్ బద్దం సెంబిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. రక్త పరిమళం తక్కువగా ఉండటంతో వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించాలని సూచించారు. రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితి చేతన మీసేవ నిర్వాహకులు భూక్య రంజిత్ నాయక్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేయించి అనారోగ్యంతో బాధపడుతున్న సెంబిరెడ్డి ని ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ నిర్వహకులు బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉగ్రవాదుల దాడికి నిరసనగా

## మూడురోజులు సంతాపం -పార్టీ జెండా అవనతం



గుడివాడ ఏప్రిల్ 23 (అజయ్ నారగాని నేటి శుభోదయ): జమ్మూ కశ్మీర్ లోని పెహేల్గాం దగ్గర పర్యాటకుల పైన జరిగినటువంటి ఉగ్రవాద దాడిలో 28మంది ని కాల్చి వేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ మూడు రోజులు సంతాప దినాలు పాటిస్తుందని గుడివాడ నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జండాను అవనతం చేసారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిని జనసేన పార్టీ ఖండిస్తుందని భారతదేశ ప్రజల అందరూ ఒకటిగా ఉన్నారని అన్నారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఎట్టి పరిస్థితిలో ఎదురుకుంటామని తెలియచే సారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షుడు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన్ కార్యదర్శి సాయన రాజేష్, గుండు వెంకట్రావు, నాగూర్ బాషా, షరీఫ్, ఇమ్మిడిశెట్టి భాను, జనపాల కిరణ్, కోసూరి ఆంజనేయులు, వెంకటేష్, వీరామహిళలు పడాల సౌమ్య, దుర్గా,శిరీషా,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మామిడి పండ్ల రైతు బజార్ ఏర్పాటు



ఖమ్మం, **(నేటి శుభోదయ):** ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశాల ప్రకారం రోటరీ నగర్ నందు "వీధి వ్యాపారుల ప్రాంగణం"లో నేటి నుండి సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయ కేంద్రాన్ని "మామిడి రైతు బజార్" మామిడి రైతులచే ఏర్పాటు చేయబడుతుందని జిల్లా ఉద్యాన పట్ట పరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ తెలిపారు. ఈ మామిడి రైతు బజార్ నందు రైతులు నేరుగా తమ మామిడి పండ్లను వివిధ రైపనింగ్ చాంబర్లో సహజ సిద్ధంగా మాగించిన మామిడి పండ్లను ఈ తాత్కాలిక మామిడి పండ్ల విక్రయ కేంద్రం ద్వార విక్రయించడానికి జిల్లా కలెక్టర్ కృషి చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఖమ్మం నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా రైతులను ప్రోత్సహించవలసిందిగా ఎం.వి.మధుసూదన్ కోరారు.

# బాధితునికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ రెండు లక్షలు అందచేత



గుడివాడ ఏప్రిల్ 23 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రెండు లక్షల రూపాయల చెక్కును బాధితుడికి అందచేశారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (ప్రజావేదిక ) లో గుడివాడ చెందిన ఎన్.పవన్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న నాయకులు అతని ఆరోగ్య చికిత్సకోసం రెండు లక్షల రూపాయలు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కు సంబందించిన ఎల్ ఓ సి చెక్కును అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు సీనియర్ అభిమాని ఉకోటి శివాజీ, పెద్ది వీరభద్రరావు, కటారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఓదాలలో ఉచిత వైద్య శిబిరం

## పటేల్ ఐ కేర్ మంథని - బుద్ధర్తి సతీష్ కుమార్



మంథని రూరల్, ఏప్రిల్ -23 (నేటి శుభోదయ తెలుగు దినపత్రిక): మంథని మండలోని చిన్న ఓదాల గ్రామంలో పటేల్ ఐ కేర్ మంథని వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. మెడికవర్ కరీంనగర్ సౌజన్యంతో గుండె సంబంధంచిన ఈసీజీ,బిపి మధుమేహ పరీక్షలు, శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అఫ్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్ సహకారంతో బుధవారం మంథని మండలోని చిన్న ఓదాల గ్రామంలో మెగా ఉచిత వైద్య సేవలు నిర్వహించడం జరిగింది. మాజీ సర్పంచ్ ఎడ్ల పద్మ బాపు మాట్లాడుతూ....వేసవి కాలంలో 41 డిగ్రీల ఎండలో మా గ్రామం లో ఉచిత వైద్య సేవలు అందించారని వైద్య బృందానికి, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసార్. ఈ కార్యక్రమంలో కుదుడుల రంజిత్ పటేల్ ,కొండ సురేశ్, వేముల మహేష్, బుద్ధార్తి సంపత్, దాసరి శ్రీను,డా.చరణ్ , డా.పి.అనీష్ కార్డియాలజీ , మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ ,కో ఆర్డినేటర్ శ్రీకాంత్, మార్కెటింగ్ ఎక్సిక్యూటివ్ శ్రీనివాస్,మెడికల్ టెక్నిషియన్ బృందం పాల్గొన్నారు.

# గుడివాడ మునిసిపల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన మనోహర్



గుడివాడ ఏప్రిల్ 23 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): గుడివాడ నూతన మున్సిపల్ కమిషనర్ గా మనోహర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ మనోహర్ ను అధికారులు, మున్సిపల్ ఉద్యోగులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలుకు సేవలు అందించడానికి కృషి చేస్తానని సిబ్బంది సహకారం తో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

## రేషన్ డీలర్స్ సమస్య ల పై జాయింట్ కలెక్టర్, జిల్లా పౌరసరఫాలశాఖ అధికారి కి వినతి పత్రం అందజేత

**గోదాము నందు రేషన్ డీలర్ కు తూకం వేసి బియ్యం లోడ్ వేయాలి.**

**రేషన్ షాపు లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం స్టాక్ ను గోదాం కు తరలించాలి.**

**రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 23,( నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు వుకే శేఖర్ రావు మరియు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో లో బుధవారం జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా పౌరసరఫాల శాఖ అధికారి కీ కలిసి రేషన్ డీలర్స్ సమస్య ల పైన వినతి పత్రం అందజేశారు. రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుంచి సన్న బియ్యం పంపిణీ లో భాగంగా గోదాము నందు బియ్యం బస్తా తూకం వేయకుండా డీలర్ కు లోడ్ వేయడం తో డీలర్ కు నష్టం కలుగుతుంది అని అన్నారు. అలాగే గత మార్చి నెల లో రేషన్ షాప్ లలో మిగిలిన దొడ్డు బియ్యం నిల్వ లను షాప్ లలో ఉంచడం కష్టతరంగా మారిందని, బియ్యం తుట్టేలు కట్టి నాణ్యత కొల్పోవు చున్నది అని అన్నారు. కావున రేషన్ షాపు లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం స్టాక్ ను గోదాంకు తరలించాలి. మరియు గోదాము నందు రేషన్ డీలర్ కు తూకం వేసి బియ్యం లోడ్ వేయాలి జాయింట్ కలెక్టర్ కు మరియు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కీ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎ. రామా, జిల్లా కోశాధికారి బి .బాలు, జిల్లా ప్రచార కార్యదర్శి వి. వెంకటేష్, టేకులపల్లి మండల అధ్యక్షుడు ఎ. సంతులల్ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ ఎమ్మెల్యే సారూ మోటూరు గ్రామప్రజల దాహార్తిని తీర్చండి

**వై. ఎస్. ఆర్. పార్టీ ప్రచారం కార్యవర్గ అధ్యక్షుడు గంటా శ్రీనివాసరరావు**



గుడివాడ ఏప్రిల్ 23 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే తాగునీటి సమస్యే లేకుండా చేస్తామని హామీలు ఇచ్చిన నాయకులు మంచినీటి చెరువు గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరమని వై. ఎస్. ఆర్.. కాంగ్రెస్ పార్టీ గుడివాడ నియోజకవర్గం ప్రచారం కార్యవర్గ అధ్యక్షుడు ఘంటా శ్రీనివాసరరావు అన్నారు. గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో నీటి సమస్య ఎప్పుడు లేదని, కానీ ఎన్నికల ముందు కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము మోటూరు గ్రామం వచ్చినప్పుడు మంచినీటి చెరువును చూసి ఇది మంచినీళ్ల చేరువ లేక డ్రైనేజీ అని గ్రామస్థులు నీరు ఎలా తాగుతున్నారని, మా పార్టీ అధికారంలోకి వస్తే మీ మంచినీళ్ల చెరువు ని మినరల్ వాటర్ చెరువుగా చేస్తానని చెప్పారని,ఎమ్మెల్యే గా ఎన్నకయ్యి 10 నెలలు దాటినా గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము పట్టించుకోకపోవడం మాటల చెప్పడమే గాని దాన్ని అమలు చేయడంలో వెనుకపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.అయ్యా రాము గారు మీరు ఎలాగో ఏమి చేయలేరు. నేను అమెరికా లాగా చేస్తాను, ఆస్ట్రేలియా లాగా చేస్తాను అని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయవద్దన్నారు. మోటూరులో నీటి సమస్యతో చాలా ఇబ్బంది పడిపోతున్నారని,మంచినీటి సమస్యను పరిష్కరించి గ్రామప్రజలకు మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## అమాయకులపై ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా...



**కేశంపేట్ మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు**

కేశంపేట (నేటి శుభోదయ): శాంతి సహనం ప్రేమ అనే హిందుత్వ భావాలు హిందూమత సాంప్రదాయం ప్రకారం ప్రజలకు అలవాటు పడ్డాయని, అంతమాత్రాన భారతదేశ ప్రజల్లో పోరాడే తత్వం లేకుండా పోయిందని పక్క దేశాలు భావించడం, అనాగరికంగా అమాయకులపై ఉగ్రదాడులకు పాల్పడడం, చేతకాక అమాయక పౌరులపై కాల్పులు జరపడం, నిస్సిగ్గుగా మతాల మధ్య చిచ్చు రేపడం, మనదేశంలో తిండికి లేకున్నా పక్క దేశాలపై ఓర్వలేని తనంతో అలజడులు సృష్టించాలని, ఏ దేశాలైతే సంపూర్ణ హిందుత్వ భారతదేశంపై దాడులకు తెగ పాల్పడుతున్నారో ఆ దేశాలన్నీ మట్టి కొట్టుకుపోయే సమయం ఆసన్నమైనట్లుగా అనిపిస్తుందని, అఖండ భారతావనిలో అలజడులు సృష్టించి, దేశ ప్రజలను చంపిన ఏ ఒక్కడు ఇప్పటివరకు ప్రపంచంలో బ్రతకలేదని, వారికి ఆఖరి ఘడియలు సమీపించినప్పుడే అఖండ భారతావని పై దాడులకు పాల్పడుతారని, జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో అమాయక పౌరులపై ఉగ్రవాది దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేశంపేట్ మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు..

## ఉత్తమ ఫలితాలు సాధించిన సి ఎస్ పురం కేజీబీవీ విద్యార్థినులు

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను అభినందించిన ప్రిన్సిపల్ షేక్ రేష్మ**



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /సి ఎస్ పురం): కనిగిరి నియోజకవర్గం సి ఎస్ పురం లోని కేజీబీవీ విద్యార్థినులు పదవ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించారని కేజీబీవీ ప్రిన్సిపల్ షేక్ రేష్మ తెలిపారు. ఫలితాల వివరాలు వైష్ణవి 557 మార్కులతో ప్రథమ స్థానం, నాగశ్రీ 495 మార్కులతో ద్వితీయ స్థానం, యజ్ఞశ్రీ 487 మార్కు లతో తృతీయ స్థానం సాధించినట్లు ఆమె తెలిపారు. పదవ తరగతిలో మొత్తం 32 మంది పరీక్షలు రాయగా 27 మంది ఉత్తీర్ణత సాధించి 84.375 % గా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను, ఉపాధ్యాయునులను కేజీబీవీ సిబ్బందిని ఆమె అభినందించారు



ప్రకాశం జిల్లాలోని కేజీబీవీ కేంద్రాలలో పామూరు కేజీబీవీ సీనియర్ ఇంటర్ విద్యార్థినిలు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రథమ స్థానంలో నిలిచిన టి శ్రీదేవి (960)కి 4000 ద్వితీయ స్థానంలో నిలిచిన డి హేమశ్రీ (952)కి 3000 నగదు అందించి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వారిని అభినందించి బహుమతి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మరియు ఎంపీసీ గ్రూప్ నందు 903 మార్కులు సాధించిన ఎం మాధురికి టి రమేష్ సంస్థ తరపున 1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి, ఎం ముసలయ్య, కేజీబీవీ ప్రిన్సిపల్ కటకం సజన, టి వెంకటేశ్వరరావు, వి వెంకటేశ్వరరెడ్డి, పి తిరుపతిరెడ్డి, వై వెంకటసుబ్బయ్య, విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు



## బహుజన్ సమాజ్ పార్టీలో ఏట సంపత్ చేరిక



మంథని/ పెద్దపల్లి, ఏప్రిల్ -23 (నేటి శుభోదయ దినపత్రిక): పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఏట సంపత్ బుధవారం బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగినది. ఏటా సంపత్ కు బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్ జనగామ రవికుమార్, జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగినది. నా నియామకానికి సహకరించిన మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ జనగామ రవికుమార్,జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు లకు కృతజ్ఞతలు తెలియజేసారు. పూలే అంబేద్కర్ కాన్సిరాం గార్ల ఆశయాలను నా వంతుగా నేటి నుండి ప్రజల్లోకి తీసుకెళ్లి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతనీకి కృషి చేస్తానని ఏట సంపత్ తెలిపారు.

## మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**భూ భారతి చట్టం పై సందేహాల నివృత్తికి కృషి**

**పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం**

**ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**

**మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రాణాలిక**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




మంథని రూరల్,ఏప్రిల్ -23( నేటి శుభోదయ దినపత్రిక): భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తిస్థాయిలో నీ వృత్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ



శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్దనిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ....భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని,



స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , మంథని తహసిల్దార్ కుమార స్వామి, రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ తో సమావేశం

### హెచ్ఎం కే.వసంత



పెద్దపల్లి/ ధర్మారం, ఏప్రిల్ -23 (నేటి శుభోదయ దినపత్రిక): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం. నందిమేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చివరి వర్కింగ్ డే సందర్భంగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. గడిచిన విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయు లు విద్యార్థులకు బోధించిన తీరు రాష్ట్ర,జాతీయస్థాయిలో విద్యార్థులు సాధించిన పలు అచీవ్మెంట్స్, గత విద్యార్థుల చదువుకు సంబంధించిన ఫలితాల గురించి వివరించారు. ఉత్తమ ఫలితాలు, పథకాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఎండాకాలం పాఠశాల సెలవు రోజుల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం కె.వసంత మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ వాడకంపై ముఖ్యమైన సూచనలు చేశారు. సెల్ ఫోన్ విద్యార్థుల దృష్టిని భిన్న దశలకు



మళ్ళిస్తున్నాయి ఇది వారి చదువులపై ప్రభావం చూపుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలు సెల్ ఫోన్ వాడకాన్ని నియంత్రించాలని సూచించారు. ఎండాకాలం సెలవు దినాల్లో విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎక్కువగా బయట తిరగకుండా ఇంట్లో ఉండాలని నీరు ఎక్కువగా తాగాలని ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని చెరువులు, కుంటల్లో, కాలువల వంటి ప్రమాదకరమైన ప్రాంతాల్లో ఈతకు వెళ్లవద్దని హెచ్చరించారు. తల్లిదండ్రుల అనుమతి లేకుండా బయటకు వెళ్ళవద్దని నీటి ఆటలు ఆడేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నాణ్యమైన విద్యను క్వాలిఫైడ్, ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులచే విద్యను బోధిస్తున్నామని పరిసర గ్రామాల ప్రజలు ఇంత మంచి సదవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం,యూనిఫామ్, ప్రొజెక్టర్ ల ద్వారా డిజిటల్ క్లాసులు నిర్వహిస్తున్నప్పటికీ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత ఉపాధ్యాయులపై ఎంత ఉందో మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు,యువజన సంఘాల నాయకులు,పేరెంట్స్ అందరి బాధ్యతగా స్వీకరించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖా నుండి కానిస్టేబుల్ సతీష్ పాల్గొని డ్రగ్స్ మత్తు పదార్థాల పై విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ వారు మాట్లాడారు. డ్రగ్స్ వాడకం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని మీరు మీ లక్ష్యాలపై దృష్టి పెట్టి డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలని సూచించారు. గతంలో జరిగిన పలు సంఘటనల గురించి విద్యార్థులకు వివరించారు డ్రగ్స్ గంజాయి మత్తుపదార్థాలు,సిగరెట్లు, మద్యపానం తో ప్రమాదాలు దాని చట్టపరమైన పరిణామాలు మరియు మానసిక ఆరోగ్యం పై ప్రభావాలను వివరించారు. సెల్ ఫోన్ లో గేములు, అనవసరమైన యాప్ లతో కాలక్షేపం చేయవద్దని హెచ్చరించారు. అనంతరం ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల కు వచ్చిన మార్కుల జాబితా ప్రోగ్రెస్ కార్డులను అందచేశారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సతీష్, పాఠశాల ఇన్చార్జి బి. రాజ్ కుమార్, ఉపాధ్యాయులు. దేవరాజ్, మహేందర్, నాగయ్య, రజిత, అర్పితారెడ్డి, వసంత, పద్మశ్రీ, అనురాధ జమున, రాజ్యలక్ష్మి, మధు, తాజోద్దీన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొండ మౌనిక, మహిళా సంఘాల ప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 11 లక్షల 94 వేల 180 రూపాయల అక్రమ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సొమ్ము రికవరీ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని /పెద్దపల్లి, ఏప్రిల్ - 23: ( నేటి శుభోదయ దినపత్రిక): పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వ ప్రాజెక్టుల



గురించి నిర్వహించిన భూసేకరణలో జరిగిన అక్రమ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపుల నుంచి 11 లక్షల 94 వేల 180 రూపాయల సోమ్ము రికవరీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని మంగల్పల్లి నందు గతంలో సింగరేణి కొరకు జరిగిన భూసేకరణ లో మరణించిన వారి పేరు పై మంజూరైన ఆర్%డ% ఆర్ ప్యాకేజి నిధులు 11 లక్షల 94 వేల 180 రూపాయలను అక్రమాలకు పాల్పడి, నకిలీ రికార్డు సృష్టించి తప్పుడు గుర్తింపు పత్రాలను ఉపయోగించి బ్యాంక్ ఖాతాను ప్రారంభించి, చట్ట విరుద్ధంగా తీసుకున్నారని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ తేల్చిందని,వీరు అందించిన నివేదిక ప్రకారం ఆ సోమ్ము రికవరి వసూలు చేశామని తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ నివేదిక ప్రకారం అక్రమాలకు పాల్పడిన కల్వల సునీల్ కుమార్, కల్వవిజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ల అనిల్ కుమార్, కల్వల విలీషా, కనుకుంట్ల శ్రీనివాస్, కూర్మ రాజేందర్, మోడీ శ్రీనివాస్ పై మంథని రెవిన్యూ డివిజన్ అధికారి గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు కేసు నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సముద్రాల తీరాలు, పుణ్యక్షేత్రాలు ప్రతి భారతీయుడు కోసం ఆర్.వి ట్రావెల్స్ కొత్త దారులు సృష్టిస్తున్నది



సాధనాల వీరేంద్ర(**నేటి శుభోదయ**): కూకట్పల్లి ఏప్రిల్ 23,2025.: టూరిజం రంగంలో దాదాపు 25 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో దేశంలోనే టాప్ ట్రావెల్ సంస్థల్లో ఒక్కటిగా నిలిచి అతిధిదేవోభవ అనే టాగ్ లైన్ తో దూసుకుపోతున్న (ఆర్.వి టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్) సంస్థ కష్టమర్ల సంతృప్తే తమ విజయానికి పునాదిగా భవిస్తూ తమ సేవలను మరింత విస్తరింపజేసే దిశలో భాగంగా ఏప్రిల్ 23 వ తేదీన ఏకకాలంలో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో 6 నూతన కార్యాలయాలను ఘనంగా ప్రారంభించింది. ఇప్పటికి హైదరాబాద్, బెంగుళూరు, విజయవాడ, తిరుపతి విశాఖపట్టణం, కరీంనగర్ వారాణసి లో తమసేవలను అందిస్తున్న ఆర్వేవి సంస్థ దేశంలో ఉన్న పట్టణ ప్రాంతాలే కాకుండా మారుమూలన ఉన్న ప్రజలకు సైతం తమ సేవలు అందుబాటులో ఉండేవిధంగా కర్నూల్ వరంగల్, ఖమ్మం, భీమవరం, ఒంగోలు, రాజమండ్రి ప్రజలను అనుసంధానం చేస్తూ ఈ నూతన కార్యాలయాలను ప్రారంభించడం గొప్ప శుభ పరిణామమని ఆనందాన్ని వ్యక్తం చేసారు సంస్థ చైర్మన్



ఆర్.వి రమణ తమ కస్టమర్లనే ముఖ్య అతిధులుగా భావించి కార్యాలయాల్ని ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రజలకు కాశీ. అయోధ్య, అమర్నాథ్ , చార్ధామ్ ముక్తినాథ్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ వంటి అనేక దేశీయ యాత్రలతో పాటు, దుబాయ్ సింగపూర్ -మలేసియా, కంబోడియా - వియాత్నం, యూరప్, ఆస్ట్రేలియా, టర్కీ, బాకు వంటి అనేక విదేశీ యాత్రలపై భారీ ఆఫర్లను అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా కాశీ అయోధ్య 3 నైట్స్ - 4 డేస్ విమాన ప్యాకేజీని చక్కటి వసతులతో 21, 999/- రూపాయలకే హైదరాబాద్ మరియు బెంగుళూరు నుంచి అందిస్తున్నామని అవకాశం అతి కొద్దీ రోజులు మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్కరు స్థానిక కార్యాలయాలకు విచ్చేసి తమకు నచ్చిన యాత్రలను బుక్ చేసుకుని తక్కువ ధరలలో చక్కటి యాత్రలను ఆస్వాదించాలని ఎల్లపుడు సంస్థకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య విచ్చేసిన ముఖ్య అతిధులకు కష్టమర్లకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృత్షతలు తెలిపారు.

# రజతోత్సవాన్ని విజయవంతం చేద్దాం

## కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



మాడ్గుల(నేటి శుభోదయ): మాడ్గుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ,మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ 25వ రజతోత్సవ మహాసభకు బిఆర్ఎస్ శ్రేణులు దండులా తరలిరావాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సారథ్యంలో జరుగనున్న 25వ రజతోత్సవ మహాసభకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తర లివెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.సభకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి 35 ఆర్టీసీ బస్సులు,నాలుగు వందల వాహనాలతో భారీగా తరలి వెళ్తామన్నారు.నియోజకవర్గంలోని 166 గ్రామ పంచాయతీలు,అనుబంధ గ్రామాలు,రెండు మున్సిపాలిటీల్లోని 37 వార్డుల్లో బిఆర్ఎస్ జెండాల ఆవిష్కరణకు దిమ్మెలను ఏర్పాటు చేశా మన్నారు.సభకు బయలు దేరేముందు ఊరు-వాడా, పల్లెల్లో అంతటా బిఆర్ఎస్ జెండాను ఎగరవేసిన అనంతరం సభకు బయలుదేరాలి.మాడ్గుల మండలం నుంచి అన్ని వాహనాలు ర్యాలీగా బయలుదేరి వరంగల్ సభకు తరలి వెళ్తాయన్నారు.అనంతరం కార్యకర్తలు,నాయకులతో కలిసి వాల్ పోస్టర్లు విడుదల చేశారు.మాడ్గుల మండలం సింగిల్ విండో చైర్మన్ తిరుమల్ రెడ్డి,మాడ్గుల మండలం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు అంబాల జంగయ్య గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ శంకర్ నాయక్,మాజీ జెడ్పిటిసి రవితేజ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లాలయ్య గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచులు రమేష్ రెడ్డి,కృష్ణారెడ్డి,శ్రీను,యాదిరెడ్డి,యాదయ్య,పార్వతమ్మ,మాజీ ఎంపిటిసిలు బ్రహ్మం గౌడ్,వెంకటయ్య,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ ధర్మారెడ్డి,సుధీర్ గౌడ్,ఆరోగ్య రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ సుభాష్,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రాజు గౌడ్,చెన్నయ్య,యాదయ్య,వెంకటయ్య,లక్పతి,తిరుపతి,దేవరాజు నాయక్, వెంకటయ్య, గణేష్, కుమార్,మహేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పల్నాడు జిల్లాలో

## ప్రథమ స్థానం సాధించిన కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్



విద్యార్థిని అభినందించిన డీఈవో మరియు పలువురు అధికారులు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పల్నాడు జిల్లాలోని ప్రథమ స్థానం సాధించిన కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని కోనేటి కావ్య శ్రీ.590 మార్కులు కైవసం చేసుకుంది విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్ మరియు, జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ. విద్యార్థినికి పలువురు అధికారులు ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# విజయవాడ ఎం. పి. చిన్ని పై విష ప్రచారం మానకుంటే చరిత్ర హీనులుగా మిగులుతారు

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హెచ్చరిక



గుడివాడ ఏప్రిల్ 23 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ) : తమ్ముడు మీద ఈర్ష్యతో ప్రవర్తించి ఎంపీ పదవి పోగొట్టుకున్నావ్, మళ్లీ చిన్నిపై తప్పుడు ఆరోపణలతో రాజకీయ జీవితాన్ని కోల్పోతావని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హెచ్చరించారు. పార్టీకి వెన్నుపోటు పొడిచిన నీవ్వు నీతి వ్యాఖ్యలు చెప్పేది, సొంత తమ్ముడి ఎదుగుదలను చూసి ఓర్వలేక కుళ్లు రాజకీయాలతో పతనం అయిపోయావు గుర్తుపెట్టుకో కేశినేని నాని,, నీ ఉనికి కోసమే చిన్నిపై పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నావన్నారు. ప్రజల ఛీత్కారానికి గురైన నువ్వు సొంత తమ్ముడి పై విషం కక్కుతూ కుటుంబ సభ్యుల విశ్వాసం కూడా కోల్పోయావని అన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలతోనే రాజకీయ జీవితాన్ని కూల్చోయినా సిగ్గు రాలేదా అన్నారు. కుటిల రాజకీయాలు చేస్తూ అదః పాతాళానికి వెళ్లిపోయావని, ఇప్పటికైనా తీరు మార్చుకో మనిషిగా నైనా విలువ ఉంటుందన్నారు. చిన్నిపై విషం కక్కితే చివరకు రాజకీయ మూరు?డిగా మిగిలిపోతావని, వైసీపీ పద్ధతులు అవలంబిస్తూ మరింత దిగజారి పోతున్నావని, ప్రజలకు మంచి చేసేందుకు ప్రయత్నిస్తున్న ఎంపీ కేసినేని చిన్నిపై చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. వేలకోట్లు ఎగ్గొట్టిన నాని వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. వైసిపి -% కో అంతా కలిసి ఏపీ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని, ఏపీ సమగ్ర అభివృద్ధికి చంద్రబాబు నాయకత్వంలో తామంతా నిబద్ధతతో కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా నీచ రాజకీయాలను మానుకోవాలని, అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఆడపిల్లలకు సమానంగా అవకాశాలు కల్పించడం మన ఇంటి నుండే ప్రారంభించాలి**

**మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం,(**నేటి శుభోదయ**): మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ



ఇంటికి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహనా, సమీర్ దంపతులకు 23 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ





ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువకాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల సమస్యలకు భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టంతో సంపూర్ణ పరిష్కారం

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**రైతులు, భూ యాజమానులు సంతోషంగా ఉండేలాగా అధికారులు కృషి చేయాలి**

**మధిర మండల కేంద్రంలో భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం, మధిర,(**నేటి శుభోదయ**): భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంతో అపరిష్కృత భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి భూ యాజమానులు, రైతులు సంతోషంగా ఉండేలాగా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో మధిర మండలానికి సంబంధించి భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల పై జరుగుతున్న



వివాదాలను తొలగించి, పారదర్శకంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమాచారం, జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి పూర్తి సరిహద్దులు చేసి భూ యాజమాన్యం నిర్ధారించడం జరుగుతుందని వివరించారు. ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చేయడానికి చక్కని అవకాశం భూభారతి చట్టంతో రావడం హర్షనీయమని అన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు పరిష్కరించుకోవడానికి కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించేవారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ అప్లై ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి చట్టం రూపొందించారని తెలిపారు. మండల తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా నిర్వహిస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. న్యాయబద్ధంగా భూమి కలిగిన ప్రతిఒక్కరికి భూ భద్రత, భూ హక్కుల రక్షణ కల్పించి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్గిగే విధంగా ఈ చట్టాని క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు పూర్తి స్థాయిలో విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ,



మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్థ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్, అదనపు డీఆర్డోవో నూరొద్దీన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

## ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి

**భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**నేలకొండపల్లి మండలం బుద్దారం, గువ్వలగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన నోడల్ అధికారిణి**

ఖమ్మం, నేలకొండపల్లి,(**నేటి శుభోదయ**): భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ



నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం బుద్దారం, గువ్వలగూడెం గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి



తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన



కల్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా



ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు. బుద్దారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 69, గువ్వలగూడెం గ్రామానికి సంబంధించి 63 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ దుంభిది మ్రోగించిన సెయింట్ మార్క్స్ విద్యార్థులు

## విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ ఎం జయకుమార్



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/





పామూరు): పామూరు పట్టణంలోని ప్రముఖ ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థ సెయింట్ మార్క్స్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పి జయశ్రీ 589/600, ఆర్ జాహ్నవి 586/600, లహరి 583/600 మార్కులతో రాష్ట్రస్థాయి కార్పొరేట్ పాఠశాలలతో పోటీపడి ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా సెయింట్ మార్క్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం జయ కుమార్ మాట్లాడుతూ బట్టి విధానంతో కాకుండా విద్యార్థులకు ప్రతి సబ్జెక్ట్ పై అవగాహన కల్పించినందువల్ల నిలకడగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థినులను, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, స్థానిక సిబ్బందిని ఆయన అభినందించారు

# మాజీ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) ఖబడ్దార్ జాగ్రత్త-గరిమెళ్ళ



విస్సన్నపేట: నేటి శుభోదయం(ప్రతినిధి కమలాకర్): ఎన్టీఆర్ జిల్లా తిరువూరురోజు నియోజకవర్గంలోని విస్సన్నపేట విస్సన్నపేట మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరిమెళ్ళ లోకేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) రాజకీయలో రాకముందు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు,నిరుపేదలకు కుట్టు మిషన్లు, మెడికల్ క్యాంపులు, దయాలసిస్ పేషెంట్లకు ఆర్థిక సహాయాలు చేశారు తెలుగుదేశం పార్టీలోకి వచ్చి 2,80,000 ఓట్లు మెజార్టీతో గెలుపొందిన పార్లమెంట్ సభ్యులపై ఓడిపోయిన మాజీ ఎంపీ నీవు (కేశినేని నాని) తెలుగుదేశం పార్టీపై విషం కక్కుతున్నావు ఖబర్దార్ నీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో మీకు బుద్ధి చెబుతామని హెచ్చరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమెళ్ళ లోకేశ్వరరావు ఈ కార్యక్రమంలో మురుగుల ప్రసాద్ మేషపాపం నవీన్,వేంపాటి వేమన,సాంబార్ నాగలక్ష్మి,స్టాలిన్,గునిశెట్టి నరేంద్ర,మేడా కమలాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాస్ రాష్ట్ర కమిటీ సమావేసాన్ని విజయవంతం చేయాలి



**పులిచెర్ల,ఏప్రిల్ 23 ,(నేటి శుభోదయ)- విశాఖపట్నంలో ఈనెల 27న బాస్ రాష్ట్ర కమిటీ ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తున్నట్టు భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశానికి బాస్ వ్యవస్థాపకులు పేటీఎం శివప్రసాద్, యు పి ఎస్ సి కమిషన్ సభ్యులు చలం, తదితర ముఖ్య నేతలు పాల్గొంటారని ఈ సమావేశానికి బాస్ ప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పాలకుంట శ్రీనివాసులు కోరారు.**

# పాదగయా క్షేత్రం దర్శించుకున్న దేవదాయ ఏడిసి దంపతులు



పిఠాపురం, ఏప్రియల్ 23 (నేటి శుభోదయ ప్రతినిధి) : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన పాదగయా క్షేత్రం శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం దేవదాయ శాఖ అడిషనల్ కమీషనర్ టి.చంద్రకుమార్ దంపతులు దర్శనానికి విచ్చేశారు. వారికి వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి, శ్రీ అమ్మవార్ల, ఆలయ ప్రాంగణంలో వున్న ఆలయాలను దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవదాయ శాఖ అడిషనల్ కమీషనర్ టి.చంద్రకుమార్ దంపతులకు వేదపండితులు వేద ఆశీర్వచనం చేశారు. దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ వారికి శేష వస్త్రాలు, స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపకమీషనరు డి.ఎల్.వి.రమేష్ బాబు, సహాయ కమీషనరు కుర్రాకుల శ్రీనివాస్, కాకినాడ జిల్లా డి.ఇ.ఓ. ఈ.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కుల నమోదు ప్రక్రియ కోసం రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**నేలకొండపల్లి మండలంలోని గ్రామాల నుంచి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్**



ఖమ్మం, నేలకొండపల్లి,(**నేటి శుభోదయ):** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ మండలం నేలకొండపల్లిలో రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా బుధవారం వరకు గ్రామాలలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తు వివరాలు, ఏలాంటి భూ సమస్యలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కొత్త చట్టం ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ చట్టం అమలు పరిధిలో శాశ్వత పరిష్కారాలకు మార్గం సూచించారు. నేలకొండపల్లి మండలంలో భూ సమస్యలు పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. గత చట్టం కంటే కొత్త చట్టం లో మెరుగైన అంశాలు ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్డీసి, పాలేరు నియోజక వర్గ నోడల్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ శ్రీనువాస్, అధికారులు, తదితరులు ఉన్నారు.



## ప్రకృతి వ్యవసాయంతో నవధాన్యాల సాగు లాభదాయకం



పులిచెర్ల,ఏప్రిల్ 23 ,(నేటి శుభోదయ): - రొంపిచర్ల,బొమ్మయ్యగారి పల్లి పంచాయతీ పరిధిలో బుధవారం నవధాన్యాల సాగుపై మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.ప్రకృతి వ్యవసాయంతో నవధాన్యాల సాగు లాభదాయకమని ఎన్ ఎఫ్ ఏ నాంచారమ్మ అన్నారు. మాస్టర్ ట్రైనర్ రమేష్ నవధాన్యాల సాగు విధానం. సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం ప్రకృతి వ్యవసాయం వలన కలిగే లాభాల గురించి సమగ్రంగా వివరించారు. ప్రభుత్వ వ్యవసాయంలో మహిళా సంఘాల సభ్యులు రైతులు భాగస్వామ్యులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో రెడ్డమ్మ, కోమల, విజయలక్ష్మి, అనంతలక్ష్మి, రూపకల, సుధారాణి, ఓబులేసు, రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన పాకాల వైస్ ఎంపీపీ



పులిచెర్ల,ఏప్రిల్ 23 ,(నేటి శుభోదయ):- వర్గాలు వీడి ఒకటిగా చేరి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేద్దామని అందుకు మీ అందరి సహకారం అవసరమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. తిరుపతి జిల్లా పాకాల లో వైసీపీకి చెందిన పాకాల వైస్ ఎంపీపీ చిన్న కేశవరెడ్డి తన అనుచరులతో ఎమ్మెల్యే పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపిలో చేరిన చెన్నకేశవరెడ్డి అనుచరులకు ఎమ్మెల్యే పులివర్తి నాని,పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పారు. వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి టీడీపీలో చేరడంతో పాకాల మండలంలో వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకోసం పని చేసే ఉద్యోగులకు క్రీడలు మానసికోల్లాసం కలిగిస్తాయి

**- జిల్లా పంచాయతీ అధికారిని అరుణ**



గుడివాడ ఏప్రిల్ 23 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): నిత్యం ప్రజలకోసం పనిచేసే పంచాయతీ రాజ్ సిబ్బంది కి మూడు రోజుల పాటు జరిగే పోటీలు ఒకింత ఆహ్లాదాన్ని.. ఆనందాన్ని... మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే స్పోర్ట్స్ -కల్చరల్ మీట్ లక్ష్యం అని కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి డా. జె అరుణ పేర్కొన్నారు. ఈ నెల 24 వ తేదీన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్టీఆర్ స్టేడియం లో జరిగే క్రీడా పోటీలను డిపిఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పంచాయతీ కుటుంబం మొత్తం ఒక్కచోట కలిసి ఆట పాటలలో పాల్గొనడం కన్నుల పండుగ గా ఉందని అన్నారు. క్రీడా కారులు మంచి క్రీడా స్ఫూర్తి తో సుహృద్భావ వాతావరణం లో ఉత్సాహం గా పాల్గొనాలని అన్నారు. గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారిణి సంపత్ కుమారి కృష్ణా జిల్లా పిఆర్-25 స్పోర్ట్స్ -కల్చరల్ మీట్ ను ప్రారంభించారు. అనంతరం క్రికెట్, షటిల్ బాడ్మింటన్, చెస్ క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గుడివాడ ఎంపిడిఓ బండారు ఏడు కొండల విష్ణు ప్రసాద్,జిల్లా పంచాయతీ స్పోర్ట్స్ కమిటీ అధ్యక్షులు బొమ్మసాని శ్రీనివాస్, కన్వీనర్ బగ్గా జగదీష్, సభ్యులు భట్రాజు కోటయ్య, రాధాకృష్ణ,గోపి చందు, ప్రకాష్ నాథ్, కల్చరల్ కమిటీ అధ్యక్షులు రెబ్బా రాజబాబు, కన్వీనర్ వంగా శ్రీనివాస్, సభ్యులు ఓగిరాల తిరుమల వెంకటరత్నం, అంజనాదేవి, పి.డి జ్యోతి, పి ఈ టీలు,వివిధ మండలాల ఈఓ పిఆర్ -ఆర్డి లు,పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, డిపిఓ డి ఎల్ పి ఓ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హవా




పులిచెర్ల,ఏప్రిల్ 23 ,(నేటి శుభోదయ):- రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదలైన ఎస్సెస్సీ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హవా కొనసాగించారు. మండలంలో 312 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 170 మంది ఉత్తీర్ణులయ్యారు. కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కుశ్నిహాజ్ 587 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో టాపర్గా నిలిచింది. సబీహఫిర్దౌసి 576 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో,ఆఫాన్ 563 మార్కులు సాధించి తృతీయ స్థానంలో మండల టాపర్లుగా నిలిచారని ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య తెలిపారు. మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని రమ్య 560 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచారని, కావేటిగారిపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని తనుశ్రీ 536 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారని, అలాగే మంగళంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని నందిని 528 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారని, ఎల్లంకి వారి పల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని గుణశ్రీ 516 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ ఫలితాల్లో విజయకేతనం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు,ప్రజలు అభినందించారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్



పిఠాపురం, ఏప్రియల్ 23 (నేటి శుభోదయ ప్రతినిధి) : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఈనెల 25న పిఠాపురం నియోజకవర్గం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం జిల్లా కలెక్టర్



షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. గవర్నమెంట్ హై స్కూల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ ఈనెల 25న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గం పర్యటన సందర్భంగా పిఠాపురంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం, రచ్చబండ కార్యక్రమం, మహిళ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ వంటి కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. హెలిప్యాడ్ ను పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. క్రీడా మైదానంలో ఏర్పాటు చేయడం జరిగిందని, హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను హౌసింగ్ పీడీ అధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. గవర్నమెంట్ హై స్కూల్ లో నిర్వహించే రచ్చబండ కార్యక్రమం సక్రమంగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలని ఈ కార్యక్రమాన్ని అవసరమైన ఏర్పాట్లను జిల్లా రెవిన్యూ అధికారి, డ్వామా పీడీ, కాకినాడ ఆర్డీవో పర్యవేక్షించాలన్నారు. యు.కొత్తపల్లి గ్రామంలో నిర్మించనున్న నూతన టీటీడీ కళ్యాణ మండపం, గొల్లప్రోలు, చేబ్రోలు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపన శిలాఫలకాల ఆవిష్కరణ ఉంటుందన్నారు. ఈ ఏర్పాట్లను జేడ్పీ సీఈవో చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రథాలపేట అంబేద్కర్ సామాజిక భవనంలో బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళల విద్యార్థులకు కుట్టు



మిషన్లు, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏర్పాటులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, బీసీ కార్పొరేషన్ ఈడీ చూడాలన్నారు. అనంతరం పిఠాపురం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఏరియా ఆస్పత్రికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీసీఎస్హెచ్ఎస్, ఏపీఎంఎస్ఐడిసి అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మీడియా ప్రతినిధులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సమాచార పౌర సంబంధాల అధికారులు చూడాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున తగినంత తాగునీరు, బటర్ మిల్క్, ఇతర స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి కాన్వాయ్ దగ్గర, గ్రీవెన్స్ స్వీకరణ దగ్గర ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో ప్రతిష్టంగా బారికేడ్లను ఏర్పాటు చేయాలని రోడ్డు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద విద్యుత్ స్తంభాలు పనులను విద్యుత్ శాఖ చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. పోలీసు శాఖ ద్వారా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్.. ఎస్పీ, జేసీ, సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి ఏర్పాటుకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర రావు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పాడా పీడీ ఏ.చైత్రవర్షిణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూములను భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం : జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

**భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం**

**ఎర్రుపాలెం మండలం జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 అవగాహన సదస్సును నిర్వహించిన జిల్లా రెవెన్యూ అధికారిణి**




ఖమ్మం, ఎర్రుపాలెం, (**నేటి శుభోదయ):** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. బుధవారం జిల్లా రెవెన్యూ అధికారిణి, ఎర్రుపాలెం మండలం జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి



హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూ భారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టం లో కీలక అంశాలు, చట్టంలోని వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత, ఎర్రుపాలెం మండల ఎంపిడివో సురేందర్, తహసీల్దార్ ఉషా శారద, వ్యవసాయ శాఖ ఏడి స్వర్ణ విజయ చంద్ర,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రైతులకు వారి భూములపైన పూర్తి హక్కులు కల్పిస్తుంది

### అవగాహన సదస్సులలో......కలెక్టర్




నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(**నేటి శుభోదయ):** రైతుల భూములపై వారికి పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టం తెచ్చిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఈ క్రమంలో ఎవరికైనా భూ సంబంధిత సమస్యలు ఉంటే వాటిని భూభారతి ద్వారా పరిష్కరించేందుకు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, తద్వారా రైతులకు భూములపై పూర్తి భరోసా లభిస్తుందని అన్నారు.భూభారతి (భూమి హక్కుల రికార్డు ) చట్టం-2025 పై బుధవారం చందూర్, మోస్రా మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొని, రైతులకు ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములకు సంబంధించి ఏవైనా వివాదాలు ఉంటే వాటిని తొలగించి, భూములపై పూర్తి హక్కులు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనుందని అన్నారు. ధరణిలోని వివరాల ప్రకారం భూభారతి రికార్డులలో వాటిని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే, రైతులు తమ భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే అర్జీలు అందించవచ్చని సూచించారు.

ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. కానీ ప్రస్తుత భూభారతి చట్టం కింద భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీఓకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల భూమికి సంబంధించిన చిన్నచిన్న సమస్యలు మండల స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని కలెక్టర్ అన్నారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ ఉండడం వల్ల ఏ మాడ్యూల్ కింద దరఖాస్తు చేయాలన్నది తెలియక ఒకింత ఇబ్బందులు పడేవారని, భూభారతిలో కేవలం నాలుగు మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన పద్ధతిలో దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని, ఇదివరకటి ధరణిలో ఇలాంటి అవకాశం ఉండేది కాదన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. భూ సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులు అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో అప్పీల్ వ్యవస్థ ఉందని, అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. ఈ. చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన ఆధార్ తరహాలో భూధార్ సంఖ్యను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. భూ వివరాలతో పాటు భూమి హద్దులతో కూడిన సర్వే మ్యాప్ పట్టా పాస్ పుస్తకానికి జత చేయబడుతుందని సూచించారు. అసైన్ మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. భూభారతి చట్టంలో ఇంకా ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై రైతులు సలహాలు, సూచనలు చేయవచ్చని సూచించారు. ఈ సదస్సులలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కావేటిగారిపల్లి జడ్పీహెచ్ఎస్ టాపర్ గా తనుశ్రీ


తనుశ్రీ

పులిచెర్ల,ఏప్రిల్ 23 ,(నేటి శుభోదయ):- మండలంలోని కావేటిగారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాలలో 41 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. మంజువాణి తెలిపారు. పి తనుశ్రీ 536 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందని,459 మార్కులతో చరణ్ ద్వితీయ స్థానంలో నిలిచారని, షరన్ 445 మార్కులతో తృతీయ స్థానం లో నిలిచారాని హెచ్ఎం తెలిపారు. ఈ ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# టెన్త్ విద్యార్థి ఆత్మహత్య

### అర్జవాని గూడెంలో విషాదం

### ఇక వారసుడు లేదని - అమ్మానాన్న కన్నీరు మున్నీరు



మచిలీపట్నం ఏప్రిల్ 23 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): పదవ తరగతి పరీక్షలో మరో సారి ఫెయిల్ కావటంతో.. ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలం అర్జావాని గూడెంలో ఈ విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అర్జావాని గూడెం గ్రామానికి చెందిన గోవాడ రామకృష్ణ ఓ మినీ వ్యాన్ డ్రైవరు. ఆయనకు ఒక కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు. కుమారుడు గోవాడ అనిల్ కుమార్ ( బిట్టు) పెద తుమ్మిడి హైస్కూలులో గత ఏడాది పదవ తరగతి చదివాడు. కానీ ఫెయిల్ అయ్యాడు. సప్లమెంటరీలోనూ కృతార్థుడు కాలేక పోయాడు. ఈ ఏడాది మళ్లీ పదవ తరగతి పరీక్షకు సిద్ధమయ్యాడు. మళ్లీ ఫెయిల్ కావటంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. బుధవారం ఉదయం తమ ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఏకైక వారసుడు అర్ధంతరంగా ఆత్మహత్య చేసుకోవటంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. అర్జావానిగూడెం విషాదంలో మునిగిపోయింది. తమ బిడ్డకు పోస్టుమార్టం జరపొద్దని పోలీసులకు తల్లీదండ్రులు వేడుకున్నారు. గ్రామస్థులు సైతం తల్లిదండ్రులను ఓదార్చి, మద్దతు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కారంపూడి



(నేటి శుభోదయ): పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులు సత్తా చాటారు. కందుకూరి సంజీవరాజు 600 మార్కులు గాను 588 మార్కులు సాధించారు. పల్లె మహేశ్వరి 600 మార్కులు గాను 586 మార్కులు సాధించారు సురే వైష్ణవి 600 మార్కులు గాని 583 మార్కులు సాధించారు అనీ పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ మర్రి అనిల్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బినోమ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహోత్సవం స్టాళ్లను సందర్శించిన పోలీస్ కమీషనర్





(నేటి శుభోదయ): నేడు జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు నిర్వహించిన రైతు మహోత్సవం బుధవారం ముగిసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ మేళా నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్టాళ్లను సందర్శించారు. అధిక దిగుబడులను అందించే వంగడాలు, మేలు జాతి పాడి పశువులు, సాగు పరికరాలు, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులను తిలకించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రాష్ట్రంలోని పలు యూనివర్సిటీల శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు వివిధ రకాల పంటల సాగులో పాటించాల్సిన మెలకువలు, సస్యరక్షణ చర్యలు, ఆధునిక వ్యవసాయం, భూసారం పెంపుదల, అధిక దిగుబడులను అందించే వంగడాలు, తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా నేడు బుధవారం చివరి రోజు సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపిఎస్., రైతు మహోత్సవం స్టాళ్లను సందర్శించారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వం

### - తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### తిరుమలాయపాలెం మండలంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, (నేటి శుభోదయ): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో రూ. 1.30 కోట్ల ప్లాన్ నిధులతో గ్రామం కిరువైపుల 1.5 కి.మీ. మేర నిర్మించే సైడ్ డ్రెయిన్ల పనులకు శంఖుస్థాపన, ఏలువారిగూడెం గ్రామంలో రూ. 20 లక్షల ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామన్నారు. ఉగాది నుండి దేశంలో ఎక్కడా లేనివిధంగా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నట్లు, ప్రతి పేదవారు కడుపునిండా భోజనం చేస్తున్నారన్నారు. భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెస్తున్నట్లు, పైలట్ ప్రాజెక్ట్ గా పాలేరు నియోజకవర్గంలోని





నేలకొండపల్లి ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం వచ్చిందని మంత్రి అన్నారు. ధరణి చట్టంతో అభద్రతకు లోనయిన ప్రజలకు భూ భారతి చట్టంతో భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణాన్ని తలపించిన రైతు మహోత్సవం వేడుక

### ఉత్సాహంగా పాల్గొన్న అన్నదాతలు

### ఆధునిక సాగుపై సలహాలు, సూచనలు అందించిన శాస్త్రవేత్తలు, నిపుణులు

### విశేషంగా ఆకట్టుకున్న వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాళ్లు

### నూతన సాగు పద్ధతులపై అనుభవాలను పంచుకున్న ఆదర్శ రైతులు

### సందేహాలను నివృత్తి చేసుకున్న ఐదు జిల్లాల రైతులు

### కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆయా కార్పొరేషన్ల చైర్మన్ల సందర్శన



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(నేటి శుభోదయ): రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 21 నుండి మూడు రోజుల పాటు నిర్వహించిన రైతు మహోత్సవం వేడుక బుధవారం సాయంత్రం నాటితో ముగిసింది. ప్రభుత్వ



ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేయగా, నిజామాబాద్ తో పాటు కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్, జగిత్యాల ఐదు జిల్లాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పండుగ వాతావరణం కనిపించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన 130 కు పైగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రైతులు, వారు పండించిన ఉత్పత్తులతో పాటు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులను, ఆధునిక సాగు పరికరాలు, అధిక దిగుబడులను అందించే వంగడాలు, మేలు జాతి పాడిపశువులు తదితర వాటిని స్టాళ్లలో ప్రదర్శించగా, రైతులు ఎంతో ఆసక్తితో తిలకించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య శాఖ శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన యూనివర్సిటీ, ఇతర వ్యవసాయ పరిశోధనా కేంద్రాల శాస్త్రవేత్తలు మూడు రోజుల పాటు కొనసాగిన వర్క్ షాపులో ఆయా అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఏ.జానయ్య, వివిధ విభాగాల అధిపతులు శ్రీలత, అంజయ్య, చంద్రశేఖర్, ప్రవీణ్, శివకృష్ణ, శాస్త్రవేత్తలు రాజ్ కుమార్, శ్వేత, రాజశేఖర్, విజయ్, స్వప్న తదితరులు వివిధ రకాల పంటల సాగులో పాటించాల్సిన మెళుకువలు, సస్య రక్షణ చర్యలు, ఆధునిక వ్యవసాయం, భూసారం పెంపుదల, అధిక దిగుబడులను అందించే వంగడాలు, తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలను సాధించేందుకు అవలంబించాల్సిన





పద్ధతులు, వాణిజ్య పంటల ఎంపికకు పరిశీలించాల్సిన అంశాలు తదితర విషయాలపై సెషన్ల వారీగా రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పురస్కారాలు అందుకున్న అభ్యుదయ రైతులతో పాటు రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు సైతం రైతు మహోత్సవం వేదిక ద్వారా తమ అనుభవాలు పంచుకున్నారు.

## స్టాళ్లను సందర్శించిన కలెక్టర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు

కాగా, చివరి రోజైన బుధవారం జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తదితరులు రైతు మహోత్సవ వేదిక, స్టాళ్లను సందర్శించారు. రైతులు, రైతు ప్రతినిధులతో మమేకం అయ్యి మూడు రోజుల పాటు కొనసాగిన ఈ కార్యక్రమం గురించి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మహోత్సవ వేడుక నిర్వహించడం పట్ల హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. సాగు విషయాలలో అనేక నూతన విధానాలు, సరికొత్త పద్ధతులు, ఆధునిక సాంకేతికత గురించి తెలుసుకోగలిగామని, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డు గ్రహీతలైన అభ్యుదయ రైతుల అనుభవాలతో పాటు వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, సైంటిస్టులు, నిపుణులు తమ పరిశోధనా అనుభవాలను, నేటి సామాజిక వ్యవసాయక స్థితిగతులను మేళవిస్తూ అనేక అంశాలపై అవగాహన కల్పించారని, పంటల సాగులో నూతన ఒరవడికి, అధిక దిగుబడుల సాధనకు ఈ మేళా ఎంతగానో దోహదపడుతుందని గట్టి నమ్మకాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నిజామాబాద్ జిల్లాలో రైతు మహోత్సవ వేడుక నిర్వహించడం వల్ల స్థానిక రైతులతో పాటు జిల్లాకు అనుకుని ఉన్న కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల రైతులకు కూడా ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులు, సామాజిక అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ, అనుబంధ రంగాలలో శాస్త్రవేత్తలు కనుగొన్న నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సాగు రంగంలో మెళకువలు, యాంత్రీకరణ తదితర అంశాలపై సైంటిస్టులు, నిపుణులు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అభ్యుదయ రైతులు వారి అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో పాటు అనుబంధ రంగాల ఉత్పత్తులకు సంబంధించిన సుమారు 130 కు పైగా స్టాళ్లను రైతులు ఎంతో ఆసక్తిగా తిలకిస్తూ, ప్రయోగాత్మక పరిశీలన ద్వారా అవగాహనను పెంపొందించుకోగలిగారని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ పరిశీలించిన అంశాలను, నూతన సాగు విధానాల గురించి రైతులు గ్రామాలలో సహచర రైతులకు తెలియజేస్తూ వారిని కూడా అధిక దిగుబడుల సాధన దిశగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ రైతు మహోత్సవానికి ఎలాంటి అవరోధాలు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచామని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు. నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది

# వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలి

### భూగర్భజలాల పెంపుకై ఇంకుడుగుంతల నిర్మాణంకు ప్రజలు సహకరించాలి

### ఇంకుడుగుంతుల నిర్మాణాలు, త్రాగునీరు పై మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం,(నేటి శుభోదయ): వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ఠ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ అన్నారు. బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ







సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా, ఇంకుడుగుంతల నిర్మాణం పై అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంటింటికి త్రాగునీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల ఫాలోఅప్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఎక్కడ త్రాగునీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టాలని అన్నారు. త్రాగునీరు సరఫరా సమయపాలనంగా ఇచ్చే విధంగా సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రతి కమర్షియల్ భవనాలు, అపార్ట్మెంట్, వ్యాపార సముదాయాలు, ఇంటి ప్రక్కన ఖాళీ స్థలం ఉన్న వారు ఇంకుడుగుంతల ఏర్పాటును తప్పనిసరిగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తమ పరిధిలో వార్డ్ ఆఫీసర్లు ప్రతి ఇంటిని సందర్శించి ఇంకుడుగుంతల నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని భూగర్భజలాలుగా మారుస్తూ నీటి నిల్వలను మెరుగుపరచవచ్చని అన్నారు. దోమల వ్యాప్తి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో సన్యాసయ్య, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో తల్లితండ్రులు మీ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి

## సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి




మంథని/పెద్దపల్లి/ రామగుండం, ఏప్రిల్ -23 (నేటి శుభోదయ దినపత్రిక): పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉండాలి. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదం జరగకుండా ముందస్తుగానే జాగ్రత్తలు పాటించడం మంచిదని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తల్లితండ్రులకు సూచించారు.బుధవారం నుండి పాఠశాలలకు వేసవి సెలవులు సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ హెడ్



మాస్టర్ మల్లేశం ఆధ్వర్యంలో విద్యార్థని విద్యార్థుల తల్లితండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశం లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పలు సూచనలు,జాగ్రత్తగా తెలియజేయడం జరిగింది. పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించకండి.అవసరమైతే ఈత నేర్పించాలి అనుకుంటే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లండి. మైనర్ పిల్లలకు మోటార్సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. వారికి తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్త తీసుకోండి.మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు వారి చేతికి ఇవ్వకండి. సోషల్ మీడియా వాడకం వలన ప్రమాదం లో పడే అవకాశం ఉంది. తెలియని వారు పంపిన మెసేజ్ లు, ఫోన్ కాల్స్, లింక్ లు ఓపెన్ చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే అవకాశం ఉందన్నారు.స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. చేడు స్నేహితుల వలన చేడు అలవాట్ల కు బానిసలుగా మారి భవిష్యత్తు జీవితాలు నాశనం చేసుకొనే అవకాశం ఉందన్నారు.మధ్యాహ్న సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించకండి. ఉదయం మరియు సాయంత్రం వేళల్లో మాత్రమే ఆడుకోవడానికి వారికి అనుమతినివ్వండి. ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంప్రదాయాలను నేర్పించాలి.సంప్రదాయ పనులు గురించి వారికి చెప్పాలి. ఇలా పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటించినట్లయితే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి.సంప్రదాయ పనులు చెప్పాలి. పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటిస్తే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి అని సీఐ తల్లితండ్రులకు సూచించారు.ఈ సమావేశం లో స్కూల్ టీచర్స్, తల్లితండ్రులు పాల్గొన్నారు. గోదావరిఖని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ -2 రవీందర్, ఉన్నత ప్రాథమిక పాఠశాల విఠల్ నగర్ లో ఎస్సై రమేష్ , తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి వేసవి సెలవులు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు, సైబర్ క్రైమ్స్, మైనర్ డ్రైవింగ్,పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం, చెరువులు,బావులు, నదులు,వాగులలో ఈతకు వెళ్లడం అక్కడ జరిగే ప్రమాదాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వివరించారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఐటీ మంత్రి సోదరుడు శ్రీను బాబు

### శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు



మంథని రూరల్, ఏప్రిల్ -23 (నేటి శుభోదయ దినపత్రిక): మంథని మండల పరిధిలోని కన్నాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ కృష్ణ భగవానుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకుని ఈ ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ పీ రమ - సురేష్ రెడ్డి,శ్రీకాంత్, బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, అన్ని విభాగల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## అతి సాధారణ విద్యార్థుల చేత అసాధారణ ఫలితాలు సాధించిన విజన్ విద్యాసంస్థ...



యాడికి ఏప్రిల్ 23 ( బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండలంలో అతి సాధారణ విద్యార్థుల చేత అసాధారణ ఫలితాలు రాబట్టడం లో మరోసారి తమ సత్తా ను చూపిన విజన్ విద్యా సంస్థ.. పదవ తరగతి ఫలితాల లో 60 మంది కి గాను 13 మందికి 550 మార్కులకు పైగా, 29మంది కి 500 మార్కులకు పైగా సాధించారు.. ఇందులో 586 మార్కులతో హెచ్. మాధవి, 582 మార్కుల తో యం. అసిఫ్, 578 మార్కులతో యం. కల్పన, డి.జ్ఞానేశ్వర్ సాయి, 574మార్కుల తో డి.విజయ లక్ష్మి, 573 మార్కులతో యు.లోహిత 572మార్కులతో డి.నిక్షిత 568మార్కులతో డి.అఖిల 566 మార్కులతో సి.నరసింహ, 565 మార్కులతో సి నవ్యశ్రీ, 565 మార్కులతో ఏ.గౌస్ బాష 553 మార్కులతో బి.పవన్ కుమార్, 553 మార్కులతో కే. రేణుక, 547 మార్కులతో పి.వరలక్ష్మి మరియు కే.జయ రంగ,535 మార్కులతో యం.లక్ష్మి, బి.రాజ వర్ధన్ నాయుడు, కే.దీపిక, 530 మార్కులతో టి.హఫీజా, వి. జయశ్రీ, 528 మార్కులతో బి.సింధుజా రెడ్డి, 5 23 మార్కులతో వి.అప్సర్, 517 మార్కులతో యస్. విక్రాంత్ రెడ్డి 516 మార్కులతో కే.రుతిక, 506 మార్కులతో యన్. హర్షిని 505 మార్కులతో డి.యశ్వంత్ 504 మార్కులతో సనా కౌసర్, 502 మార్కులతో సి. ప్రణతి,500 మార్కులతో జూహీత ప్రియా తమ ప్రతిభను కనబరిచారు.. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను విజన్ యాజమాన్యం అభినందించడం జరిగినది.. సహకారం అందించిన తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



## హృదయ విదకారం జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రదాడిని ఖండించిన బిజెపి నాయకులు



యాడికి ఏప్రిల్ 23 బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) : మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద మండల బిజెపి అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన చేపట్టడం జరిగింది. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడి బాధాకరం అని బిజెపి మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ తెలిపారు జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రహల్గాయి జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిలో 28మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. బారముల్ల ఇప్పటికీ ఇద్దరు ఉగ్రవాదులను హత మార్చడం జరిగింది.అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి చేయడం చాలా బాధాకరం, ఈ దాడిని ఖండిస్తూన్నాను,మా కుటుంబ సభ్యులను కోల్పోయినట్లుగా ఉంది,అదే విధంగా చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలి, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను,గాయపడిన వారు త్వరలో కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అదే విధంగా అమాయక పౌరులపై ఉగ్రవాదులు దాడిని పిరికి పంద చర్య, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరం ఏకంగా నిలబడాలని కోరుతున్నాను. నాగ శేఖర్ మాట్లాడుతూ ఇది మన దేశ ఐక్యత సమగ్రతపై దాడి ఈ దాడికి కారణమైన వ్యక్తులను తగిన శిక్ష విధించేలాగా చూడాలని. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చింత చౌదయ్య. ఆంజనేయులు కృపాకర్. ఎస్సీ మోర్చా వేణుగోపాల్. మరాఠీ శేఖర్ .లడ్డు .సురేష్. జయరాముడు మొదలగు బిజెపి నాయకులు కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మరియు విశ్వహిందూ పరిషత్ కూడా పాల్గొనడం జరిగింది

## పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వేణు



మంథని రూరల్, ఏప్రిల్ -23 (నేటి శుభోదయ దినపత్రిక): జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణు ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంథని మండలం గుంజపడుగు, అంగ్లూరు, మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వేణు జిల్లా సహకార అధికారి శ్రీమాలతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శుభ్రపర్చి ఆరబెట్టిన, 17 శాతం తేమ వచ్చిన ధాన్యాన్నే తూకం వేయాలన్నారు. అంతేగాకుండా కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించడంతో పాటు రైతుల వివరాలు ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు, సెంటర్ నిర్వాహకులు, రైతులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంట ఏడిఏ అంజని, రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్,తహశీల్దార్ కుమారస్వామి, సహకార శాఖ అధికారి బి నరేష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్,సంఘ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైల్వే జనరల్ మేనేజర్ ని కలిసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

### దంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి వినతి, హామీ ఇచ్చిన రైల్వే జి. యం



ఖమ్మం, నేటి శుభోదయ ::: దంసలాపురం దగ్గర గేట్ నెంబర్ 106 అండర్ బ్రిడ్జి నిర్మాణం గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండటం వలన స్థానిక రైతులు పరిసర గ్రామ ప్రజలు ఇబ్బంది పడటం ప్రత్యక్షంగా చూసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి బుధవారం జనరల్ మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే వారిని కలిసి వినతిపత్రం సమర్పించి త్వరిత గతిన అండర్ బ్రిడ్జి నిర్మాణం నిర్మించాలని కోరడం జరిగింది. స్పందించిన రైల్వే జనరల్ మేనేజర్ సంబంధిత చీఫ్ ఇంజనీర్ తదితర అధికారులతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా ఇంతకముందు ప్రతిపాదించిన డోర్నకల్ -మిర్యాలగూడెం, డోర్నకల్-గద్వాల రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చి డోర్నకల్-వెన్నారం మరిపెడ మోతే ద్వారా వెళ్ళటానికి ఇంతకు ముందు ప్రతిపాదించిన పనులు పై చర్చించారు. అదేవిధంగా ఈ సందర్భంగా గతం లో రద్దు చేసిన రైళ్లను తిరిగి పున:రుద్దరించాలని ఖమ్మం, బోనకల్, ఎర్రుపాలెం, డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వెళ్ళే మార్గంలో గాంధీనగర్ స్టేషన్ లో రైళ్లను నిలుపుదల చేయాలని రైల్వే జీఎంని కోరడం జరిగింది.

# ఉగ్రవాదుల రాక్షస చర్యలను యావత్ ప్రపంచం ఖండించాలి

### పర్యాటకుల్ని పొట్టణ పెట్టుకున్న పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలపై మండిపడ్డ కూటమి నేతలు

నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): మంగళవారం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడికి నిరసనగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ మరియు నిరసన ప్రదర్శన బిజెపి,



టిడిపి, జనసేన గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కొండిశెట్టి వెంకట రమణయ్య బిజెపి కనిగిరి కన్వీనర్ మమ్మీ డాడీ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన అమరవీరులకు



శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము, ఈ దాడిలో పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులు పర్యాటకుల మీద విచక్షణారహితంగా, హిందూ మతమునకు చెందిన వారిని టార్గెట్ చేస్తూ విచక్షణారహితంగా బట్టలు విప్పదీసి హిందువుగా గుర్తించి పర్యాటకుల్ని కాల్చి చంపటం, ఒక మహిళ చంపొద్దు అని కోరిన మీరు ముస్లింలు కాదు అని మాట్లాడి కాల్చి చంపటం, ఒక వ్యక్తి నేను ముస్లింను అని చెప్పినా కూడా నీవు ముస్లిం కాదు హిందువువి అని కాల్చి చంపడం, వారిని వెంటాడి వెంబడించి తరిమి తరిమి విచక్షణారహితంగా కాల్చి చంపటం, ఆర్థికంగా, రాజకీయంగా ఘోరాతి ఘోరంగా దెబ్బతిన్న పాకిస్తాన్ ఇలాంటి తీవ్రవాదులను ప్రోత్సహించి భారతదేశంలో మరణ హోమాన్ని సృష్టిస్తున్న పాకిస్తాన్ కి త్వరలో నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం శక్తి ఏమిటో చూపించి ప్రపంచ పటంలోనే పాకిస్తాన్ ను కనుమరుగు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని అన్నారు.గతంలో చాలాసార్లు భారతదేశ, దేశ సైన్యం సత్తా ఏమిటో ఒకసారి గతాన్ని గుర్తించుకోవాలని, త్వరలో నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ సైన్యం సరైన అరాచక శక్తులకు గుణపాఠం చేసే రోజు దగ్గర లోనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, పిడుగు శ్రీనివాసులు, పాలపర్తి రమణయ్య,వాయినేని రాఘవ, జాజం



చిన్న సుబ్బయ్య, వెంగల్ శెట్టి బాబురావు,పెరమణ విజయ చారి,జమ కాల నరేష్, కే సుబ్బారావు, చామల శ్రీనివాసరెడ్డి, గుత్తి మహి, మీనిగ శ్రీనివాసులు, బత్తుల సత్యనారాయణ, శేషం మోషే, పి తిరుపతయ్య, వరద ఓబులేసు, ఎం మధు, బండ్ల నారాయణ, నర్సింగు సాంబశివరావు, బొంతల హజరత్ కుమార్, కె వి ఆర్, గద్దె సుధాకర్,పోక వినోద్, బుస్స వెంకటేష్, చాంద్ భాష, మనోజ్, నల్లబోతుల పవన్, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ పాక్ ఉగ్రవాదులారా

### సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపంద చర్య

### పాక్ కుక్కలను ఏరివేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది

### భారత ప్రజలు ఐక్యంగా నిలబడి ఉగ్రాన్ని తుడిచిపెట్టాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు

### ఉగ్ర దాడికి నిరసనగా ఖమ్మంలో కొవ్వొత్తులతో ర్యాలీ

### పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం,(**నేటి శుభోదయ**): సైనిక దుస్తుల్లో వచ్చి ముస్లింలా, కాదా అని నిర్ధారించుకొని మరీ హత్యాకాండకు పాల్పడటం ఉగ్రవాదుల పిరికిపంద చర్యకు నిదర్శనమని బిజెపి ఖమ్మం జిల్లా







అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలో విహారానికి వెళ్లిన 26మంది హిందువులను పాకిస్తాన్ ఉగ్రవాదులు పొట్టనపెట్టుకొవడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లురి కొటేశ్వరరావు ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ %ు% బి గెస్ట్ హౌస్ నుండి మయూరి సెంటర్ మీదుగా ట్రాఫిక్ సిగ్నల్ వరకు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించి అక్కడ పాక్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నెల్లురి కొటేశ్వరావు మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ౌ% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా



చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు. "పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, "ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు. "ఇప్పుడు



సమయం ఒకటే... ఉగ్రాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ గోంగూర వెంకటేశ్వర్లు , జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్ల ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, తొడుపునూరి రవీందర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు టేకుమట్ల వీర గౌడ్, ఓబీసీ మచ్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, బోయిన్పల్లి చంద్రశేఖర్ జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు కందుల కృష్ణ , జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూకే శ్యామ్ సుందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద దాడికి ఖండన

### తమిళనాడు, కర్ణాటక బిజెపి సహ ఇన్‌ఛార్జ్ పొంగులేటి

ఖమ్మం,(**నేటి శుభోదయ**): జమ్మూలోని పహల్గామ్‌లో అమాయక పౌర పర్యాటకులపై జరిగిన అనాగరికమైన, అమానుషమైన ఉగ్రవాద దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నాం అని భారతీయ జనతా పార్టీ జాతీయ నేత, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల బిజెపి సహ ఇన్‌ఛార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం నుండి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శాంతికి భంగం కలిగించడం, ప్రజలలో భయాన్ని సృష్టించడమే లక్ష్యంగా ఈ పిరికిపంద చర్య జరిగిందని, భారత మిలట్రీ దుస్తుల్లో వచ్చి ఈ దురాఘాతానికి పాల్పడటం పాకిస్తాన్ ఉగ్రవాదుల పిరికిపంద చర్యకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ చర్య ద్వారా మానవత్వం మంటగలవడంతో పాటుగా, ఒక దేశం మౌనంగా భరించే విలువలపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ నిర్ణయాత్మక నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిశిత పర్యవేక్షణలో, అన్ని భద్రతా సంస్థలు పరిస్థితిని చురుకుగా అంచనా వేస్తున్నాయని, ఈ ఉగ్రవాద నేరస్థులకు వ్యతిరేకంగా బలమైన ప్రతిస్పందనను సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ క్లిష్టమైన సమయంలో, భారతదేశంలోని ప్రతి శాంతి ప్రేమికుడు ఇటువంటి దుష్ట, విధ్వంసక శక్తులకు వ్యతిరేకంగా భుజం భుజం కలిపి ఐక్యంగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజల ఐక్యత, సోదరభావ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేసేందుకు ఇలాంటి ఉగ్రదాడులు జరుగుతున్నాయని, దాన్ని తిప్పికొట్టేలా బలమైన సందేశాన్ని వారికి వినిపించాలని పిలుపునిచ్చారు. దాడిలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పామూరు శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

### 593 మార్కులతో మండలం ఫస్ట్ సాధించిన పోకా షణ్ముఖ దీప

### ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ జిలాని భాష



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/పామూరు) : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు పదవ తరగతి ఫలితాలలో విజయ దుంభిది మోగించి మండలంలోని ప్రథమ స్థానం సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు. ఉత్తీర్ణత వివరాలు పోక షణ్ముఖ దీప (తండ్రి పోక లోక్ నాథ్) 593/600 మార్కులతో మండలం ఫస్ట్, 588 మార్కులతో యాదాల చార్వి, 587 మార్కులతో సయ్యద్ షాస్మిన్ ఉత్తీర్ణత సాధించారు. ఇంకా 580 పైగా మార్కులు 9మంది, 500 కు పైగా మార్కులు 33 మంది సాధించినట్లు, 100% ఫలితాలు సాధించి శ్రీ చైతన్యకు తిరుగులేదు అని మరొకసారి ఫలితాలు నిరూపించాయని ప్రిన్సిపాల్ జిలాని భాష తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను స్థానిక సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, ఆర్ ఎల్ అనిల్, కోఆర్డినేటర్స్ వీరా, శ్రీను, డీన్ ఎన్ కిషోర్, పదవ తరగతి ఇన్చార్జి గుత్తి మహి రాయల్, శ్రీనివాసులు, సుకుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు





## విజయ దుందుభి మోగించిన యాడికి వాగ్దేవి హై స్కూల్



యాడికి ఏప్రిల్ 23 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రమైన అటువంటి వాగ్దేవి ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో తాలూకా స్థాయిలోనే 594 మార్కులతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని చరిత్రలోనే మా రికార్డును మేమే బద్దలు కొట్టి తిరగరాసిన మా పాఠశాల వాగ్దేవి. ఇందులో భాగంగా రెండవ స్థానాన్ని. లిఖిత 592 మార్కులతోను, మూడవ స్థానాన్ని వై .హరిని 591 మార్కులతోను ఈ విధంగా ఒకటి నుంచి పది స్థానాలను కైవసం చేసుకొని విజయం పరంపరను కొనసాగించిన మా వాగ్దేవి పాఠశాల. ఇంత చక్కటి విజయాన్ని అందించినందుకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేసిన పాఠశాల కరస్పాండెంట్ ఆర్. శివ ప్రసాద్ రెడ్డి గారు తెలిపారు. అదేవిధంగా వాగ్దేవి హై స్కూల్ లో 10వ తరగతి ఫలితాల్లో యాడికి మండల చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 48 మందికి 500 మార్కుల పైబడి పాటు మండల స్థాయిలోనే కాకుండా తాలూకా స్థాయిలో తలమానికంగా నిలబడిన మా విద్యాసంస్థ వాగ్దేవి ఉన్నత పాఠశాల పాఠశాల సగటు ఉత్తీర్ణత శాతం 98% ఈ విజయం మా విద్యార్థుల యొక్క అంకితభావానికి ఉపాధ్యాయుల నిరంతర కృషికి పట్టుదలకు నిదర్శనం.



## సైనిక దుస్తుల్లో వచ్చి దారుణాలకు వడి కట్టడం పిరికిపంద చర్య

### పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను ఏరి వేసేందుకు భారత సిద్ధం

### కొండిశెట్టి రమణయ్య - ఉమ్మడిశెట్టి శ్రీను



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): సైనిక దుస్తుల్లో వచ్చి ముస్లింల కాదా అని నిర్ధారించుకొని మరి హత్యాకాండ కు పాల్పడడం ఉగ్రవాదుల పిరికిపంద చర్యకు నిదర్శనమని కనిగిరి బిజెపి కన్వీనర్ కొండిశెట్టి రమణయ్య, పామూరు మండల బిజెపి అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నుంచి కూటమి నేతలతో కలిసి వారు ఉగ్రవాదుల చర్యను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అది తక్కువ సమయంలోనే ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయమని వారన్నారు. భారతదేశం మొత్తం కుల మతాలకతీతంగా పాక్ చర్యలను, ఉగ్రవాద కార్యకలాపాలను వ్యతిరేకించాలని వారన్నారు. ఇలాంటి సమయంలో సైనికులకు దేశానికి బాసటగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి టిడిపి జనసేన నాయకులు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

